సూర్య www.suryaa.com 18వ వసంతంలోకి...

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

సంపుటి 18 | సంచిక 245

గురువారం | 26 జూన్ 2025 | విజయవాడ | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, అషాఢ శుద్ధ పాడ్యమి మ. 2.47 వరకు, ఆరుద్ర ఉ.10.27 వరకు వర్జ్యం రా.10.06 నుంచి 11.39 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.47 నుంచి 10.59 వరకు తిరిగి మ. 2.59 నుంచి 3.51 వరకు

## అంతరిక్షంలోకి దూసుకెళ్లిన
# శుభాంశు శుక్లా

### అభినందించిన ప్రధాని మోడీ

- అంతరిక్షంలోకి దూసుకెళ్లిన రెండో భారతీయుడిగా చరిత్ర సృష్టి
- రోదసీలో త్రివర్ణ పతాకం రెపరెప
- శుభాంశు శుక్లా మరో ముగ్గురు వ్యోమగాములతో నింగిలోకి దూసుకెళ్లిన యాక్సియం-4



6లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు



5లో

- 700 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 200 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- డాలరుతో రూపాయి మారకం విలువ రూ. 86.07

## ప్రజాస్వామ్యానికి చీకటియుగం 'ఎమర్జెన్సీ'



6లో

- కొత్త తరానికి ఎమర్జెన్సీ గురించి తెలియాలి
- ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు పూర్తి
- ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన బాధితులకు సంఘీభావం
- పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం

## పీ4లో మార్గదర్శుల సంఖ్య పెంచాలి



2లో

- పీ4పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఎన్ఆర్ఐల భాగస్వామ్యం పెంచేందుకు విదేశాల్లో పీ4 సలహాదారుల నియామకం
- ఎంపికైన బంగారు కుటుంబాల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సర్వే
- మంచి ఫలితాలు చూపిన మార్గదర్శులకు గుర్తింపు, గౌరవం

## జనవరి 2026 నాటికీ
# క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ఆరంభం





2లో

అమరావతి క్వాంటమ్ వ్యాలి పై జూన్ 30 న నిర్వహించేబోయే జాతీయస్థాయి వర్క్ షాప్ యొక్క పరిచయ కార్యక్రమాన్ని బుధవారం విజయ వాడలోని ఒక ప్రముఖ హోటల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి కార్యదర్శి పి.యస్.ప్రద్యుమ్న, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, నేషనల్ క్వాంటం మిషన్ సభ్యులు ప్రొఫెసర్ అనిల్ ప్రభాకర్, ఐబీఎం సంస్థ డైరెక్టర్ డాక్టర్ అమిత్ సింఘే, ఎల్టీఐ మైండ్ ట్రీ లీడ్ విజయరావు వంటి ప్రముఖులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి కార్యదర్శి పి.యస్.ప్రద్యుమ్న మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను చేసినప్పుడు, దీని వలన రాష్ట్ర ప్రజలకు ఎలాంటి లాభాలు చేకురుతాయి,

## విద్యా వ్యవస్థను
# పటిష్టం చేయాలి

- జిల్లాల్లోని ఐఏఎస్ అధికారులు వారానికి రెండు పాఠశాలలను సందర్శించాలి
- పాఠశాలల్లో అవసరమైన మేర నూతన గదులు నిర్మించాలి
- పాఠశాలల్లో సోలార్ కిచెన్లు ఏర్పాటు చేయాలి
- పదో తరగతి ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరూ ఇంటర్‌మీడియట్‌లో చేరేలా చూడాలి
- విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. విద్యా శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 48 వేల మంది చేరారని అధికారులు సీఎంకు వివరించారు.



3లో

## తెలుగు రాష్ట్రాల్లో నాలుగురోజుల పాటు వర్షాలు

ఐఎండి సూచనల ప్రకారం వాయువ్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరాల మీదగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని ఆదే ప్రాంతంలో రానున్న 24 గంటల్లో అల్పపీడనం ఏర్పడేందుకు అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## వెనుకబడిన ప్రాంతాల్లో
# పెట్టుబడులకు ప్రోత్సాహం

- రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కండి...మీరూ అభివృద్ధి చెందండి
- ధనికులు-పేదల మధ్య అసమానతలు తొలగించడమే లక్ష్యం
- ఫిక్కి జాతీయ కార్యవర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు



2లో

రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లో పెట్టుబడులు పెడితే ఎక్కువ ప్రోత్సాహకాలిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పారిశ్రామిక వేత్తలకు వివరించారు. ఫిక్కి జాతీయ కార్యవర్గ సమావేశంలో చంద్రబాబు కీలకోపన్యాసం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులకున్న అవకాశాలను ఫిక్కి ప్రతినిధులకు.. సమావేశానికి హాజరైన వివిధ కంపెనీలకు చెందిన యాజమాన్యాలకు సీఎం వివరించారు. అలాగే ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏయే రంగాలపై ఉన్నాయనే విషయాన్ని కూడా పెట్టుబడిదారుల దృష్టికి తీసుకెళ్లారు. పాలసీ మేకర్‌గా పేదరికం లేని సమాజాన్ని భావితరాలకు అందివ్వడమే తన బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పేదలకు-ధనవంతులకు మధ్య అంతరాలను తగ్గించాలంటూ చంద్రబాబు భావోద్వేగంగా ప్రసంగించారు.

## కుటీర పరిశ్రమలను
# ప్రోత్సహిస్తాం



3లో


- ఆరోగ్య తెలంగాణను నిర్మిస్తాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

పెద్ద ఎత్తున ఉపాధి, ఆదాయాన్ని సృష్టించే కుటీర పరిశ్రమలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం ట్యాంక్ బండ్ పై బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిసి చేతి వృత్తి కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకానికి సంబంధించిన స్టాల్స్ ను ప్రారంభించిన అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు.


## విద్యా ప్రోత్సాహకం
# తల్లికి వందనం

- పిల్లలను చదివించేందుకు ఏ తల్లీ ఇబ్బంది పడకూడదు
- మా అమ్మ త్యాగం వల్లే నాన్న చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారు
- మచిలీపట్నంలో మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం పలికిన తల్లికి వందనం లబ్ధిదారులు
- తల్లికి వందనం పథకం అమలుచేసినందుకు ధన్యవాదాలు తెలిపిన మహిళలు

వివరాలు-2లో



## అంతా ఇంతే!






అందుకేనేమో కూల్చివేతల పాలకులను ప్రజలు కూల్చినట్టున్నారు సార్

## స్థానిక ఎన్నికలకు
# లైన్ క్లియర్

- మూడు నెలల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించండి
- రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించిన తెలంగాణ హైకోర్టు
- ఎన్నికల సంఘానికి అన్ని రకాల సహకారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచన



3లో

రాష్ట్రంలో మూడు నెలల్లోగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అదేవిధంగా ఎన్నికల సంఘానికి ఎన్నికల నిర్వహణకు కావాల్సిన అన్ని రకాల సహకారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ మేరకు జస్టిస్ టీ మాధవీ దేవి తీర్పును వెలువరించారు.


## రోడ్డు ప్రమాద బాధితులకు
# నగదు రహిత చికిత్స

- ఈ పథకాన్ని తీసుకొచ్చిన కేంద్ర మంత్రికి ధన్యవాదాలు
- ప్రమాద సమాచారంపై పోలీసులు వెంటనే స్పందించాలి
- నగదు రహిత చికిత్స పథకం అమలుపై సన్నాహక సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



3లో

## పాస్‌పోర్ట్ ధృవీకరణలో ఉత్తమ పోలీస్‌గా అవార్డు



7లో

### తెలంగాణ పోలీసులకు 'సర్టిఫికేట్ ఆఫ్ రికగ్నిషన్' ప్రదానం

2024-25 ఆర్థిక సంవత్సరానికి పాస్‌పోర్ట్ దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించినందుకు గుర్తింపుగా, విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలంగాణ పోలీసులకు "సర్టిఫికేట్ ఆఫ్ రికగ్నిషన్"ను ప్రదానం చేసింది. ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ బి. శివధర్ రెడ్డి ఐపిఎస్ స్వీకరించారు.

## డ్రగ్స్‌ను వ్యతిరేకిద్దాం

- మాదక ద్రవ్యాలపై కఠినంగా వ్యవహరిస్తాం
- ఎవరు తీసుకున్నా..చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
- మొదటి థ్రిల్‌గా అనిపిస్తుంది
- కాని అలవాటుగా మారితే జీవితాలు చెడిపోతాయి
- జలవిహార్‌లో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోస్టర్‌లను ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొన్నం, అడ్లూరి,



వివరాలు-3లో




# పీ4లో మార్గదర్శుల సంఖ్య పెంచాలి : పీ4పై సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి, జూన్ 25:- జీరో పావర్టీ లక్ష్యంగా ప్రభుత్వం తీసుకువచ్చిన పీ4 విధానంపై అమలుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. మార్గదర్శుల గుర్తింపు, బంగారు కుటుంబాల ఎంపిక అంశాలపై సిఎం సమీక్షించారు. పీ4 విధానంలో మేలు చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19,15,771 బంగారు కుటుంబాలను గుర్తించగా వారిలో ఇప్పటి వరకు 87,395 కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారని అధికారులు వివరించారు. సమాజంలో చాలామంది ఏదో ఒక రూపంలో పేదలకు సాయం చేసేందుకు ఆసక్తిగా ఉన్నారని, అలాంటి వారికి పీ4ను వేదికగా మార్చాలని సిఎం అన్నారు. మార్గదర్శకులుగా ఉండేవారిని సంప్రదించేందుకు...బంగారు కుటుంబాలను వారితో అనుసంధానం చేసేందుకు మరింత ఎక్కువ దృష్టిపెట్టాలని సిఎం సూచించారు. ఈ కార్యక్రమాన్ని నిత్యం మోనిటరింగ్ చేసేందుకు కాల్ సెంటర్‌ను ప్రభుత్వం సిద్ధం చేసింది. మార్గదర్శకులుగా ఉండాలనుకునే వారికి అసవరమైన సమాచారాన్ని, గైడెన్స్ ఇచ్చేలా వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సిఎం సూచించారు. మార్గదర్శులతో బంగారు కుటుంబాలను అనుసంధానించిన తరవాత.... అంతకుముందు వారి పరిస్థితి, బంగారు కుటుంబంగా ఎంపికైన తరువాత వారి జీవన ప్రమాణాలను తెలుసుకునేందుకు సర్వేలను కూడా నిర్వహించాలని సిఎం సూచించారు. కార్యక్రమం అమలుపై విధిగా ఆడిటింగ్ నిర్వహించడం, మూడు నెలలకు ఒకసారి సమీక్షించడం, 4 ప్రభావాన్ని నివేదకల ద్వారా ఎప్పటికప్పుడు మార్గదర్శకులకు కూడా అందించాలన్నారు. పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలు, సెలబ్రిటీలు, ఉన్నత వర్గాలవారితో ప్రత్యేక కార్యక్రమాలు పీ4 కాన్సెప్ట్‌ను వివరించి...వారిని మార్గదర్శులుగా ఉండేందుకు ఆహ్వానించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శుల భాగస్వామ్యం పెంచేందుకు టాప్ 100 కంపెనీలకు చెందిన సీఈఓలు, సివోవోలు, సీఎఫ్ఓ, ఎండిలు, ఛైర్మన్‌లతో నేరుగా తానే మాట్లాడి పిలువునిస్తానని సిఎం అన్నారు.

# వెనుకబడిన ప్రాంతాల్లో పెట్టుబడులకు ప్రొత్సాహం

## ● రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కండి...మీరూ అభివృద్ధి చెందండి ● ధనికులు-పేదల మధ్య అసమానతలు తొలగించడమే లక్ష్యం ● ఫిక్కి జాతీయ కార్యవర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు



అమరావతి, జూన్ 25: రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లో పెట్టుబడులు పెడితే ఎక్కువ ప్రొత్సాహకాలిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పారిశ్రామిక వేత్తలకు వివరించారు. ఫిక్కి జాతీయ కార్యవర్గ సమావేశంలో చంద్రబాబు కీలకోపన్యాసం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులకున్న అవకాశాలను ఫిక్కి ప్రతినిధులకు.. సమావేశానికి హాజరైన వివిధ కంపెనీలకు చెందిన యాజమాన్యాలకు సీఎం వివరించారు. అలాగే ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏయే రంగాలపై ఉన్నాయనే విషయాన్ని కూడా పెట్టుబడిదారుల దృష్టికి తీసుకెళ్లారు. పాలసీ మేకర్‌గా పేదరికం లేని సమాజాన్ని భావితరాలకు అందివ్వడమే తన బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పేదలకు-ధనవంతులకు మధ్య అంతరాలను తగ్గించాలంటూ చంద్రబాబు భావోద్వేగంగా ప్రసంగించారు. గత ఐదేళ్ల పాలనను పెట్టుబడిదారులు మరిచిపోవాలని.. ఆ భూతం మళ్లీ రాదని.. పెట్టుబడిదారులకు ఎటువంటి భయాలు లేకుండా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టుకోవచ్చని భరోసానిచ్చారు. పెట్టుబడులు మొదలుకుని.. రాజకీయాల వరకు.. చరిత్ర మొదలుకుని.. భవిష్యత్తు అంచనాల వరకు ఇలా వివిధ అంశాలపై చంద్రబాబు తన అంతరంగాన్ని పారిశ్రామిక వేత్తలకు వివరించారు.

**పెట్టుబడులు రావాలి... పేదరికం పోవాలి**

రాష్ట్రంలో పెట్టుబడులకు చాలా అవకాశాలు ఉన్నాయని ఫిక్కి జాతీయ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్ర సమగ్రాభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా పని చేస్తోంది. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలకు పెట్టుబడులు వచ్చేలా పాలసీలు తెస్తున్నాం. వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పే కంపెనీలకు ఎక్కువ ప్రోత్సాహకాలు ఇస్తాం. ఉత్తరాంధ్ర, రాయలసీమల్లో పెట్టుబడులు పెట్టండి. రాయలసీమ ప్రాంతం గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్, హైటెక్ ఇండస్ట్రీస్, ఏరో స్పేస్ రంగాలకు అనువుగా ఉంటుంది. ఉత్తరాంధ్ర జిల్లాలకు గూగుల్ వంటి సంస్థలు రానున్నాయి. అలాగే విశాఖ కేంద్రంగా సీ కేబుల్ వేయనున్నారు. సింగపూర్-విశాఖకు సీ-కేబుల్ వేస్తున్నారు. ఇక ఈ ప్రాంతంలో కెమికల్, ఫార్మా, టూరిజం, స్టీల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉంటుంది. గోదావరి జిల్లాల్లో ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలకు అవకాశం ఉంటుంది. అమరావతి, ఆ చుట్టు పక్కల ప్రాంతాల్లో ఏఐ, క్యాంటం వ్యాలీ.. ఇన్నోవేషన్స్ వంటి అంశాలపై ఫోకస్ పెడుతున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీకు అనువైన ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టండి. రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయండి.. మీరు అభివృద్ధి చెందండి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా ప్రభుత్వానికి సంపద సృష్టి మీ ద్వారా జరగుతుంది. ఆ సంపదను పేదలకు సంక్షేమ రూపంలో అందిస్తాం. ప్రభుత్వాధినేతగా పేదరికం లేని సమాజాన్ని భావితరాలకు అందించడం నా ముందున్న ఏకైక లక్ష్యం. అని చంద్రబాబు అన్నారు.

**ఒకప్పుడు ఐటీతో అభివృద్ధి-ఇప్పుడు డేటాతో సంపద**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పుడు టెక్నాలజీని అందివుచ్చుకుని ఐటీని ప్రమోట్ చేశానని.. ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్, ఏఐ వంటి రంగాలపై ఫోకస్ పెట్టానని సీఎం చంద్రబాబు వివరించారు. మారిన కాలంలో డేటాతో సంపద సృష్టి అనేది కీలకమైందంటూ.. ఈ రంగాలపై ప్రభుత్వం ఎలాంటి విధానాలు అవలంభిస్తుందో చంద్రబాబు వివరించారు. టెక్నాలజీ రివల్యూషన్‌ను అందివుచ్చుకున్నాం. టెక్నాలజీ ద్వారా అభివృద్ధి సాధించవచ్చని నాడే భావించాం.. మైక్రో సాఫ్ట్ వంటి ప్రముఖ కంపెనీలను తెచ్చాం. గతంలో ఐటీ కేంద్రంగా అభివృద్ధి ఆలోచనలు చేసేవాళ్లం.. ఇప్పుడు క్వాంటం వ్యాలీ మీద ఫోకస్ పెడుతున్నాం. సమాచారమనేది అతి పెద్ద ఆస్తిగా మారుతున్న ఈ కాలంలో క్వాంటమ్ కంప్యూటింగ్ రాబోయే రోజుల్లో అత్యంత కీలకంగా మారనుంది. టెక్నాలజీ ద్వారా సామాన్యునికి కూడా సేవలు అందించడంతోపాటు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చు. టెక్నాలజీతో నేరాలను కట్టడి చేయవచ్చు.. డ్రోన్లతో పోలీస్ పెట్రోలింగ్ చేయవచ్చు. ఎక్కువమందితో చేసే పనిని ఒక్క డ్రోనుతో చేయవచ్చు. మన ఆరోగ్యం ఎలా ఉందో కూడా ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి టెక్నాలజీని ఉపయోగించుకోవచ్చు. టెక్నాలజీ ద్వారా మన ఆరోగ్యాన్ని పర్యవేక్షించుకుంటూ ఉంటే.. ఆస్పత్రి ఖర్చులు కూడా తగ్గుతాయి. ఇవాళ్టి రోజుల్లో ఆస్పత్రుల్లో చేరితే బోలెడంత ఖర్చు అవుతుంది. కొన్ని ఆస్పత్రులను ఫైవ్ స్టార్ హోటళ్ల మాదిరిగా తీర్చిదిద్దుతున్నారు. ఆరోగ్యం బాగుంటే.. అసలు ఆస్పత్రులకు వెళ్లాల్సిన పరిస్థితే రాదు.. దీని కోసం టెక్నాలజీని వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజారోగ్యం విషయంలో బిల్ గేట్స్ ఫౌండేషనుతో కలిసి పని చేస్తున్నాం. ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించేందుకు టెక్నాలజీని ఎలా వినియోగించుకోవాలనే అంశంపై కసరత్తు చేస్తున్నాం. ఈ విషయంలో ఏపీని మోడల్ రాష్ట్రంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. నవంబర్ నాటికి పూర్తి స్థాయిలో ఆధార్ అథంటికేషన్ చేపడుతున్నాం. రాష్ట్రంలో అన్ని కుటుంబాల యూనిట్టుగా తీసుకుని జీయో ట్యాగింగ్ చేస్తున్నాం. ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు సేవలందించడానికి ఈ జీయో ట్యాగింగ్ ఉపయోగపడుతుంది. డేటా లింక్ చేస్తున్నాం. దాదాపు 50 అంశాలకు సంబంధించిన విషయాల్లో డేటాను పూర్తి స్థాయిలో అందుబాటులోకి ఉంచుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ఆ మేరకు రియల్ టైంలో సేవలు.. నిర్ణయాలు తీసుకునేందుకు ఉపయోగకరంగా ఉంటుంది టెక్నాలజీని వినియోగించుకుని ఏడాది కాలంలో ఆన్ లైన్ సేవలు అందిస్తున్నాం. వాట్సాప్ గవర్నెన్సును అందుబాటులోకి తెచ్చాం. 503 సేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నాం. ఆగస్టు 15నాటికి 703 సేవలను పూర్తిగా అందించేస్తాం. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**సమాజం నుంచి తీసుకున్నారు... సాయం చేయండి**

ఆర్థిక అసమానతలు తొలగించేందుకు పారిశ్రామికవేత్తలు.. ధనవంతులు ముందుకు రావాలంటూ ముఖ్యమంత్రి పిలువునిచ్చారు. మిలియన్, ట్రిలియన్ డాలర్ల ఆస్తిపరులు ఓవైపు... పూట గడవని పేదవాడు మరోవైపు అన్నట్టుగా ఉన్న అసమానతలు తొలిగేలా పని చేస్తున్నాం. సంపన్నులు సమాజానికి సేవ చేసే సమయమిది. సమాజం నుంచి ఎంతో తీసుకుని.. అభివృద్ధి చెందారు.. ఇప్పుడు పేదలకు సేవ చేయాల్సిన సమయం వచ్చింది. సమాజంలో ఆర్థిక అసమానతలు పోయేలా చేయడమే మా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత. ఒకే సమాజంలో మిలియన్ డాలర్ల ఆస్తిపరులు.. పూటకు అన్నం దొరకని నిర్భాగ్యులు ఉన్నారు. ఈ అసమానతలను తగ్గించేందుకు ప్రభుత్వం వారధిలా వ్యవహరిస్తోంది. అసమానతలను రూపుమాపేందుకు ప్రభుత్వం పీ-4 విధానాన్ని ప్రమోట్ చేస్తోంది. దీనికి పారిశ్రామిక వేత్తలంతా సహకరించాలి. అని ముఖ్యమంత్రి పిలుపిచ్చారు.

**డిజిటల్ కరెన్సీ రావాలి**

పారిశ్రామిక వేత్తల సదస్సులో ఎన్నికల్లో డబ్బు ప్రభావం మీద చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ కరెన్సీపై నేనే నివేదిక ఇచ్చాను. 500 నోట్లు రద్దు చేయాలని కోరుతున్నా. దక్షిణాది రాష్ట్రాల్లో ఎన్నికల్లో డబ్బులు పంపిణీ ఎక్కువగా ఉంది. రాజకీయాలు కలుషితం అవుతున్నాయి.. దీంతో అన్ని వ్యవస్థలు కలుషితం అవుతున్నాయి. కేవలం 100, 200 నోట్లే ఉండాలి. అప్పుడు ఎన్నికల్లో డబ్బు ప్రభావం తగ్గేందుకు అవకాశం ఉంటుంది. పెట్టుబడిదారులకు గత ప్రభుత్వ పాలన చేదు అనుభవం. ఆ ఐదేళ్ల గురించి ఆలోచన వద్దు. ఏపీకి నేను తీసుకొచ్చిన బ్రాండును గత ప్రభుత్వం ధ్వంసం చేసింది. వాళ్లు వస్తే.. మా పరిస్థితి ఏంటని కొంత మంది అడుగుతున్నారు. నాదీ హామీ...నేను ఈసారి ఏమరుపాటుగా లేను.. ప్రభుత్వం కంటిన్యూ అయ్యేలా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నాను. కేంద్రంలో ఎన్డీఏ కంటిన్యూ అయింది కాబట్టే దేశం అభివృద్ధి వైపు పరుగులు పెడుతోంది. కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం. గత ప్రభుత్వం మళ్లీ వస్తుందనే విషయం గురించి భయపడకుండా.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి. అని చంద్రబాబు పారిశ్రామికవేత్తలకు భరోసా ఇచ్చారు.

**ఇదిగో చరిత్ర... అదుగో భవిష్యత్తు... విజన్‌తో విజయం**

పారిశ్రామిక వేత్తల సదస్సులో చంద్రబాబు చరిత్రను గుర్తు చేసుకోవడంతో పాటు.. భవిష్యత్తు అంచనాలను వివరించారు. రాజకీయ నేతలు... పారిశ్రామిక వేత్తలను కలవకూడదనే అపోహ ఒకప్పుడు ఉండేది. గతంలో పారిశ్రామిక సదస్సుల్లో కూడా ప్రభుత్వం వైపు నుంచి ఎవ్వరూ పాల్గొనే వారు కాదు. దావోస్ పెట్టుబడుల సదస్సుకు హాజరైన తొలి ముఖ్యమంత్రిని నేనే. నేను 9 సార్లు దావోస్ సదస్సులకు హాజరయ్యాను. ఆర్థిక సంస్కరణలకు ముందు గ్రోత్ రేట్ కేవలం 2 శాతమే ఉండేది. ఆర్థిక సంస్కరణలు తెచ్చిన పీవీ నరసింహారావు తెలుగువాడేనని చెప్పడానికి నేను గర్విస్తున్నాను. గతంలో ఎవ్వరూ విజన్ డాక్యుమెంట్లు రూపొందించేవారు కాదు. నేను 2020 విజన్ డాక్యుమెంట్ రూపొందించాను. విజన్ 2020 నిజమైంది. ఇప్పుడు రూపొందించిన 2047 విజన్ కూడా కచ్చితంగా సక్సెస్ అయి తీరుతుంది. నేను నిర్మించిన సైబరాబాద్ సిటీని బిల్ క్లింటన్ ప్రారంభించారు. ఇప్పుడు అమరావతి నగరాన్ని నిర్మిస్తున్నాం. ఇది భవిష్యత్ నగరం. అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ. ప్రధాని నరేంద్ర మోదీ చొరవతో దేశం ఆర్థికంగా పరుగులు పెడుతోంది. 11 ఏళ్లుగా దేశంలో స్థిరమైన ప్రభుత్వం ఉంది. భవిష్యత్తు ఇండియాదే. గ్రోత్ రేట్ పెరుగుతోంది. స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంగా పని చేస్తున్నాం. 2.47 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరాలని ప్రణాళికలు సిద్ధం చేశాం. గ్రీన్ హైడ్రోజన్.. గ్రీన్ అమోనియాను ఎగుమతులు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రూ.1.45 లక్షల కోట్లు పెట్టుబడులు పెడుతోంది. బీపీసీఎల్ రూ.1 లక్ష కోట్లు, ఎల్జీ సంస్థ శ్రీసిటీలో రూ.5 వేల కోట్లు పెట్టుబడులు పెడుతున్నాయి. ఒక్క గ్రీన్ ఎనర్జీ రంగంలోనే ఐదేళ్ల కాలంలో రూ.10 లక్షల కోట్ల మేర పెట్టుబడులు తెచ్చి.. 7.50 లక్షల మందికి ఉపాధి కల్పించాలని ప్రయత్నిస్తున్నాం.

**పారిశ్రామికవేత్తలతో మాటా మంతి**

ఫిక్కీ సదస్సుకు హాజరైన పారిశ్రామిక వేత్తలతో చంద్రబాబు కాసేపు ముఖాముఖి అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..వాజ్ పేయి హయాంలోనే భారతదేశం ఒలంపిక్ క్రీడలను నిర్వహించాలనే ఆలోచన చేసింది. కానీ ఇప్పటి వరకు సాకారం కాలేదు. కాంగ్రెస్ హయాంలో జరిగిన కామన్వెల్త్ క్రీడల వల్ల చెడ్డ పేరు వచ్చింది. ఇప్పుడు నరేంద్ర మోదీ ప్రభుత్వం ఒలింపిక్ క్రీడలు నిర్వహించేందుకు ప్రతిపాదనలు పెడుతోంది. చిన్నచిన్న దేశాలే ఒలంపిక్ క్రీడలను నిర్వహిస్తున్నాయి. ఏపీలో క్రీడలకు సంబంధించిన మౌళిక వసతులను ఏర్పాటు చేస్తున్నాం. యోగాంధ్రను అద్భుతంగా చేశాం. నేను చేపట్టిన సంస్కరణల వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందింది. భూములను ఎవ్వరూ అమ్ముకోవద్దు.. భవిష్యత్తులో భారీగా ధరలు పెరగబోతున్నాయని నాడు చెప్పాను. దీంతో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో చాలామంది భూముల ద్వారా ధనవంతులయ్యారు. సూట్ కేసుల్లో కాకుండా.. గోనె సంచుల్లో డబ్బులు పెట్టుకునేవారు. ఇప్పుడు రంగారెడ్డి జిల్లా దేశంలోనే తలసరి ఆదాయం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఒకటిగా ఉంది.

# జనవరి 2026 నాటికి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ఆరంభం



విజయవాడ: అమరావతి క్వాంటమ్ వ్యాలి పై జూన్ 30 న నిర్వహించేబోయే జాతీయస్థాయి వర్క్ షాప్ యొక్క పరిచయ కార్యక్రమాన్ని బుధవారం విజయవాడలోని ఒక ప్రముఖ హోటల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి కార్యదర్శి పి.యస్.ప్రద్యుమ్న, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, నేషనల్ క్వాంటం మిషన్ సభ్యులు ప్రొఫెసర్ అనిల్ ప్రభాకర్, ఐబీఎం సంస్థ డైరెక్టర్ డాక్టర్ అమిత్ సింఘే, ఎల్టీఐ మైండ్ ట్రీ లీడ్ విజయరావు వంటి ప్రముఖులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి కార్యదర్శి పి.యస్.ప్రద్యుమ్న మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను చేసినప్పుడు, దీని వలన రాష్ట్ర ప్రజలకు ఎలాంటి లాభాలు చేకురుతాయి, క్వాంటమ్ కంప్యూటింగ్ అంటే ఏమిటి, ఎప్పుడు ఎలా వినియోగిస్తారనే అంశాలపై ప్రజల్లో ఖచ్చితమైన అవగాహనా కల్పించాలనే ఉద్దేశంతో ఈ మీడియా అవగాహనా సదస్సును ఏర్పాటు చేసామని తెలిపారు. క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీ పై ప్రజలకు అర్థమయ్యే విధంగా సరళంగా విపులీకరించాలని మీడియాను కోరారు. క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలిపై రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యాలను, దీనిని ముందుకు ఎలా తీసుకెళ్ళాలి వంటి అంశాలపై జూన్ 30న జరగబోయే వర్క్ షాప్ లో చర్చించనున్నట్లు ప్రద్యుమ్న తెలిపారు. ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ మాట్లాడుతూ, అమరావతిలో 2026 జనవరి నాటికి మొదటి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ప్రారంభమవుతుందని, ఏపీతో పాటు దేశంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న విద్య, వైద్యారోగ్యం, ఫార్మా, ఆగ్రిటెక్, మెడ్ టెక్ సంస్థలు ఈ క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ సేవలు వినియోగించుకోవచ్చని తెలిపారు. అమరావతిలో ఏర్పాటు చేసే క్వాంటం వ్యాలీ సెంటర్ ఏపీ రాష్ట్రానికి మాత్రమే పరిమితం కాదని దేశవ్యాప్తంగా క్వాంటమ్ వ్యాలి సేవలు వినియోగించుకోవచ్చని తెలిపారు.

# ఏపీలో నాలుగురోజుల పాటు వర్షాలు



అమరావతి: ఐఎండి సూచనల ప్రకారం వాయువ్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరాల మీదగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని ఆదే ప్రాంతంలో రానున్న 24 గంటల్లో అల్పపీడనం ఏర్పడేందుకు అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. దీనితో పాటుగా మరోక ద్రోణి విస్తరించి ఉందని పేర్కొన్నారు. వీటి ప్రభావంతో రాష్ట్రంలో నాలుగు రోజులు చెదురుమదురుగా పిడుగులతో కూడిన భారీ వర్షాలు, 40-60కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు, ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారీ హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు వంటి వాటి దగ్గర నిలబడరాదన్నారు. రానున్న నాలుగు రోజులు వాతావరణం క్రింది విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు.

## ఇకపై ప్రతిరోజూ ప్రజలు, కార్యకర్తలతో మాట్లాడి

# ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం




మచిలీపట్నం: ఇకపై పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, నేను ప్రతిరోజు 5గురు ప్రజలు, 5గురు కార్యకర్తలతో మాట్లాడి ప్రభుత్వ కార్యక్రమాల అమలుతీరు, పార్టీ అంతర్గత సమస్యలపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం, కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయి, పార్టీ కోసం కష్టపడిన ఏ ఒక్క కార్యకర్తను విస్మరించేది లేదు, తప్పనిసరి వారి సేవలను గుర్తిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. మచిలీపట్నంలో నిర్వహించిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ... గత ఎన్నికలకు ముందు బాబు సూపర్ 6, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, ఎన్నికల తర్వాత మన టిడిపి, సభ్యత్వం కార్యక్రమాల్లో కార్యకర్తలంతా చురుగ్గా పాల్గొన్నారు. పార్టీ కార్యకలాపాలను డిజిటల్ విధానంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానించి పనిచేసిన వారిని గుర్తించాలన్నదే మన పార్టీ విధానం. అధికారంలోకి వచ్చాక కేడర్ ను మరువకుండా చంద్రబాబు గారు, నేను ప్రతిజిల్లాకు వెళ్లినపుడల్లా కార్యకర్తలను కలుస్తున్నాం. పార్టీ అధినేత నుంచి కార్యకర్త వరకు పార్టీ ఆదేశాలను అమలు చేస్తాం. తెలుగుదేశం పార్టీ ఒక కుటుంబం. పార్టీ సంస్థాగత విషయాలు, సమస్యలపై చంద్రబాబు గారితో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నా. 10 నిర్ణయాల్లో ఒక తప్పు జరగొచ్చు,తప్పులున్నపుడు వివిధ స్థాయిల్లో నాయకుల ద్వారా తమ దృష్టికి తెస్తే సరిదిద్దుకుంటాం అని లోకేష్ అన్నారు.

**జులై 2నుంచి గడపగడపకు వెళ్లండి :** జులై 2వతేదీ నుంచి ప్రతిఒక్కరూ గడపగడపకు వెళ్లి గత ఏడాది కాలంలో మనం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. బాబు సూపర్ 6 కార్యక్రమాలన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. తల్లికి వందనం పథకం కింద ఒక్క జిఓ తో రూ.8,745 వేల కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశాం. ఆర్థిక ఇబ్బందులున్నా నిర్ణీత సమయానికే తల్లికి వందనం పథకాన్ని విజయవంతంగా అమలుచేశాం. మెగా డిఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాం. పెద్దఎత్తున పరిశ్రమలను రప్పించడం ద్వారా అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు శాయశక్తులా కృషిచేస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా వృద్ధులకు 4వేల పెన్షన్ అందజేస్తున్నాం. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతున్నాం.

**అహంకారం, ఇగోలను వీడండి :** అహంకారం, ఇగోలను ప్రజలు హర్షించరు. గత పాలకులు అహంకారంతో వ్యవహరించడం వల్లే 151 కాస్త 11కి పడిపోయింది. ఎవరైనా నాయకులు తప్పుగా ప్రవర్తిస్తే ఆ ప్రభావం పార్టీపై పడుతుంది. ప్రజల్లోకి వెళ్లి ఓర్పు, సహనంతో వారు చెప్పే సమస్యలను వింటూ పరిష్కారానికి కృషిచేయండి. గత ప్రభుత్వం కక్షసాధింపుతో నిలిపివేసిన ఉపాధి హామీ, నీరు చెట్టు బిల్లులను 90శాతం వరకు క్లియర్ చేశాం, మిగిలినవి కూడా జులైలోగా అందజేసే ఏర్పాటుచేస్తాం. కార్యకర్తలపై గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు, పెండింగ్ బిల్లులు వంటి సమస్యలుంటే మంగళగిరి కేంద్ర కార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోండి. యువగళం పాదయాత్ర, శంఖారావం కార్యక్రమంలో మీ ప్రాంతానికి రాలేకపోయాను, ఆ తర్వాత నా అవసరం లేకుండా మీరు భారీ మెజారిటీతో పార్టీని గెలిపించారు.

**రాష్ట్ర ప్రయోజనాల కోసమే కూటమి :** గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి దివాలా తీయించింది. ప్రధాని మోడీజీ మనకు అన్నివిధాలా సహకరిస్తూ ఆక్సిజన్ అందిస్తున్నారు. అమరావతి, విశాఖ ఉక్కు, విశాఖ రైల్వే జోన్ వంటి అన్ని కోర్కెలను ప్రధాని తీరుస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే టిడిపి, జనసేన, బిజెపిల కూటమి ఏర్పాటైంది, కూటమిలో మనది పెద్దన్న పాత్ర, సమస్యలుంటే కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకుంటూ సమన్వయంతో ముందుకు సాగాలి. తెలుగుదేశం పార్టీ చొరవ వల్లే వక్ఫ్ బిల్లులో 4 కీలక సవరణలు చేశారు, అది మనకున్న కమిట్ మెంట్. పార్టీలో ఏ ఒక్క నాయకుడు మనం గతంలో పడిన ఇబ్బందులు, అవమానాలను మరువకూడదు. చంద్రబాబు గారిని అక్రమంగా అరెస్టు చేసినపుడు... నేను ఆయనను కలిసేందుకు తీవ్రస్థాయిలో పోరాడాల్సి వచ్చింది.

# కొత్త తరహాలో అమరావతి అభివృద్ధి

## ● హైదరాబాద్ కంటే విభిన్నంగా ఉండబోతోంది ● ఫిక్కీప్రోగ్రామ్‌లో సీఎం చంద్రబాబు ● టెక్నాలజీ అనేది మన జీవితంలో ఒక భాగం ● స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ అనేది మన లక్ష్యం



హైదరాబాద్ విధంగా అభివృద్ధి జరిగిందో.. ఇంకా కొత్త తరహాలో అమరావతిని అభివృద్ధి చేస్తాం అని సీఎం చంద్రబాబు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంతో అనేక రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయని, ఆధునిక సాంకేతికతకు చిరునామాగా అమరావతిని తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. దేశ పురోగతిలో ఐటీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. టెక్నాలజీ మన జీవితంలో భాగంగా మారుతుందన్నారు. వికసిత్ భారత్ అనేది ప్రధాని మోడీ లక్ష్యం అని, అలాగే స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ అనేది మన లక్ష్యం అని సీఎం పేర్కొన్నారు. విజయవాడలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) ప్రోగ్రామ్‌లో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఫిక్కి ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. సంఘంలో ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉండే సంస్థ ఫిక్కి. దావోస్‌కి వెళ్లి పారిశ్రామికులని కలవడం జరిగింది. అక్కడ అంతా పెద్ద వారే కాదు, పొలిటిషియన్స్ అందరు కలుసుకుని ఒక గొప్ప అవకాశాన్ని పొందే ప్రదేశం. 1991 ముందు 1991 తర్వాత రాజకీయాల్లో చాలా మార్పులు జరిగాయి. కాంపిటీటివ్ ఎకానమీలో మనం ముందుకి వెళ్తున్నాము. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో దేశం ఆర్థిక వ్యవస్థలో ముందుంటుంది. ప్రపంచ దేశాలతో పోలిస్తే 11సంవత్సరాల నుంచి దేశం ఆర్థిక వ్యవస్థ బలోపేతమైంది. ఐటీ సంస్థ అనేది ప్రముఖ పాత్ర పోషిస్తుంది. టెక్నాలజీని ముందుకు తీసుకెళ్లడంలో ఐటీ అభివృద్ధి ఎంతగానో ఉపయోగడుతుంది. ముందు ముందు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వివిధ రకాల డ్రోన్స్ అభివృద్ధితో మానవాళికి అనేక రకాలైన సేవలు అందుబాటులోకి వస్తాయి. ఇంగ్లీషు మరియు మేథ్స్ ఐటీకి అత్యంత ముఖ్యమైన సబ్జెక్ట్స్ అని సీఎం అన్నారు. టెక్నాలజీ అనేది మన జీవితంలో ఒక భాగంగా మారుతుంది. ముందు ముందు టెక్నాలజీతో మనం డ్రైవింగ్ చేసే విధానాన్ని సైతం కనిపెట్టగలం.డ్రోన్స్‌తో రాత్రి సమయంలో పోలీసులు పెట్రోలింగ్ చేసే విధంగా అభివృద్ధి అయ్యింది. భారత దేశంలో చాలా మంది లెక్కల్లో మేధావులు ఉన్నారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు తెలుగు వారు. ప్రపంచంలోనే మైక్రోసాఫ్ట్ ఒక పెద్ద సంస్థ. మనకు ఆధార్ అనేది ఒక గుర్తింపు అయ్యింది. ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్, నాలెడ్జితో ఎన్నో అద్భుతాలు చేయచ్చు. వికసిత్ భారత్ అనేది ప్రధాని మోడీ లక్ష్యం. అలాగే స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ అనేది మన లక్ష్యం. రాబోయే రోజుల్లో అమరావతిలో మంచి అవకాశాలు రానున్నాయి. హైదరాబాద్ ఏవిధంగా అభివృద్ధి జరిగిందో ఇంకా కొత్త తరహాలో అమరావతి ని అభివృద్ధి చేస్తాము అని సీఎం చెప్పుకొచ్చారు.

# విద్యా ప్రోత్సాహకం తల్లికి వందనం

## ● పిల్లలను చదివించేందుకు ఏ తల్లీ ఇబ్బంది పడకూడదు ● మా అమ్మ త్యాగం వల్లే నాన్న చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారు ● మచిలీపట్నంలో మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం పలికిన తల్లికి వందనం లబ్ధిదారులు ● తల్లికి వందనం పథకం అమలుచేసినందుకు ధన్యవాదాలు తెలిపిన మహిళలు



మచిలీపట్నం: రాష్ట్రంలో మహిళల గౌరవం పెరిగేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, పిల్లలను చదివించేందుకు ఏ తల్లీ ఇబ్బంది పడకూడదనే తల్లికి వందనం పథకం అమలుచేశామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలు, కృష్ణా యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు ఉదయం మచిలీపట్నం చేరుకున్న మంత్రి లోకేష్ కు మూడుస్థంబాల సెంటర్ లో మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో తల్లికి వందనం లబ్ధిదారులైన మహిళలు ఘనస్వాగతం పలికారు. తల్లికి వందనం పథకం అమలుచేసినందుకు మహిళలు మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు తెలుగు మహిళలు హారతితో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ ప్రసంగిస్తూ.. ఇక్కడికి వచ్చిన మీ అందరికీ రుణపడి ఉంటాను. గతంలో మహిళలను కించపరిచేలా వ్యవహరించారు. కూటమి ప్రభుత్వంలో మహిళలను, తల్లులను గౌరవించాలని నిర్ణయించాం. సమాజంలో కూడా మార్పు రావాలి. మహిళలతో మాట్లాడే విధానం మారాలి. చట్టాలతో, డబ్బులతో ఆ మార్పు రాదు. గాజులు తొడుక్కో, ఆడపిల్లలా ఏడుస్తున్నావు వంటి వ్యాఖ్యలను మానుకోవాలి. పాఠశాలల్లో మహిళలను గౌరవించేలా విద్యార్థులకు పాఠ్యాంశాలు రూపొందించడం జరిగింది. అన్ని పనులు ఇద్దరూ సమానంగా చేయాలి.

**మా అమ్మగారి త్యాగం వల్లే చంద్రబాబు గారు రాజకీయాలు చేస్తున్నారు**

నాకు, బ్రాహ్మణికి చిన్న వయసులోనే పెళ్లి చేశారు. మేం సమానంగా ఇంటిపనులు చేసేవాళ్లం. నేను పాదయాత్ర చేసి అహర్నిశలు ప్రజల కోసం కష్టపడుతున్నానంటే అందుకు బ్రాహ్మణి సహకారమే కారణం. బ్రాహ్మణి సహకారం లేకపోతే నేను ఏం చేయలేను. మా అమ్మగారి త్యాగం వల్లే చంద్రబాబుగారు రాజకీయం చేస్తున్నారు. మా అమ్మగారు త్యాగం చేయకపోతే బాబుగారు రాష్ట్రానికి సేవ చేయలేరు. మహిళల త్యాగాలతోనే మేం ఈ స్థాయిలో ఉన్నాం. రెడ్ బుక్ పేరు వింటేనే గుండెపోటు వస్తోంది. మహిళలకు గౌరవం పెరిగేలా ఈ ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్రతో పాటు మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు కొనకళ్ల నారాయణ, ఎంపీ బాలశౌరి, జిల్లా ఇంఛార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, వర్ల కుమార్ రాజా, వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు, కాగిత కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**మచిలీపట్నం పర్యటనలో మంత్రి లోకేష్ కు అడుగడుగునా స్వాగతం**

పార్టీ కార్యక్రమాలు, కృష్ణా యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు రోడ్డుమార్గం ద్వారా మచిలీపట్నం బయలుదేరిన విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యేలు, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు ఘనస్వాగతం పలికారు. పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఇతర టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మొవ్వ మండలం నిడుమోలు వద్ద మంత్రి లోకేష్ కు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సామాన్య ప్రజానీకం ఘనస్వాగతం పలికారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వారితో ఫోటోలు దిగారు.

# జూన్ 30 నుండి శ్రీవారి సాక్షాత్కార వైభవోత్సవములు

తిరుపతి : తిరుపతి సమీపంలోని శ్రీనివాసమంగాపురంలో వెలసిన శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జూన్ 30 నుండి జూలై 02వ తేదీ వరకు శ్రీవారి సాక్షాత్కార వైభవోత్సవములు జరుగనున్నాయి. ఈ సందర్భంగా జూన్ 26న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. జూలై 03న పార్వేట ఉత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా తెల్లవారు జామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహించనున్నారు. ఉదయం 07 నుండి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడుతారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేస్తారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేసి మ్ధ్యాహ్నం 12.30 గంటల నుండి భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. సాక్షాత్కార వైభవోత్సవాల్లో భాగంగా జూన్ 30వ తేదీన ఉదయం 11 - 12 గం.ల వరకు స్నపన తిరుమంజనం చేపడుతారు. సాయంత్రం 5 - 6 గం.ల మధ్య ఊంజల్ సేవ నిర్వహిస్తారు. రాత్రి 07 - 08 గం.ల వరకు పెద్దశేష వాహనంపై శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.

జూలై 01వ తేదీన ఉదయం 11 - 12 గం.ల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 5 - 6 గం.ల మధ్య ఊంజల్ సేవ నిర్వహిస్తారు. రాత్రి 07 - 08 గం.ల వరకు హనుమంత వాహనంపై శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారు విహరించనున్నారు. జూలై 02వ తేదీన స్నపన తిరుమంజనం, ఊంజల్ సేవ అనంతరం, సాయంత్రం 6.30 - 07.00 గం.ల మధ్య లక్ష్మీ హారాన్ని ఆలయ ప్రదక్షిణగా అలంకార మండపంలోకి తీసుకురానున్నారు.

సూర్య
విజయవాడ
గురువారం
26 జూన్ 2025
సంపాదకీయం
editpage@suryaa.com



# సంతోషం, 'సీజ్ ఫైర్!'

ఇరాన్ మరియు ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ప్రకటన ఇప్పుడు ప్రపంచానికి ఒక ఆశాజనక మార్గం. ఇటీవల ప్రపంచాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేసిన పరిణామాల మధ్య, ఇరాన్ మరియు ఇజ్రాయెల్ నాయకత్వాలు కాల్పుల విరమణను ప్రకటించాయి. ఈ ప్రకటనతో ఆ ప్రాంత ప్రజల జీవితాల్లో కొత్త ఆశ ప్రారంభమైంది. ఇప్పుడే అన్ని సమస్యలు పరిష్కారం కాలేవు. కానీ, పరిస్థితులు క్రమంగా మెరుగుపడతాయనే నమ్మకాన్ని ఈ నిర్ణయం కలిగిస్తోంది.

ప్రపంచం మొత్తాన్ని గడగడలాడించిన మధ్యప్రాచ్య ఉద్రిక్తతలకు కొంతవరకు తగ్గుదల సృష్టించిన పరిణామం ఇది. ఇరాన్ మరియు ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న విభేదాలు కొన్ని దశాబ్దాలుగా ప్రాంతానికి, ప్రపంచానికి అశాంతిని, అనిశ్చితిని తెచ్చిపెట్టాయి. ఈ రెండు శక్తివంతమైన దేశాల మధ్య ఇటీవల నెలకొన్న తీవ్ర యుద్ధ వాతావరణం అనేక అమాయక ప్రాణాలను బలిగొంది. అంతర్జాతీయ మార్కెట్లను కుదిపేసింది. ప్రజల భద్రత, భవిష్యత్తు ప్రశ్నార్థకమయ్యింది.

అయితే, ఎట్టకేలకు ఇరాన్ మరియు ఇజ్రాయెల్ నాయకత్వాలు తీసుకున్న కాల్పుల విరమణ నిర్ణయం, ప్రపంచానికి కొంత ఊరటను కలిగించింది. ఇది తాత్కాలిక ఉపశమనం కావొచ్చు కానీ, శాశ్వత శాంతికి మార్గం సృష్టించే అవకాశాన్ని కలిగించిందని చెప్పుకోవచ్చు. ఈ పరిణామం ద్వారా గల్ఫ్ ప్రాంతంలో పరిస్థితులు మెరుగయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. చమురు ధరలు తగ్గే నమ్మకం, ప్రజల భయాలు తొలగే అవకాశాలు, విద్యా, ఆరోగ్య, వాణిజ్య రంగాల్లో కొత్త ఊపు కనిపించనుందన్న ఆశను ఇది కలిగిస్తోంది.

ఈ యుద్ధ పరిస్థితుల కారణంగా చమురు ధరలు తీవ్రంగా పెరిగాయి. గల్ఫ్ ప్రాంతం నుంచి చమురు సరఫరా నిలిపివేయబడటం వల్ల అంతర్జాతీయ మార్కెట్లు అస్థిరంగా మారాయి. అయితే, ఈ కాల్పుల విరమణ కొనసాగితే, చమురు సరఫరా తిరిగి పునరుద్ధరించబడే అవకాశం ఉంది. దాంతో ధరలు క్రమంగా తగ్గుతాయి. రవాణా ఖర్చులు నియంత్రణలోకి వస్తాయి. ప్రజల నిత్యవసరాలకు సంబంధించిన ధరలు తగ్గే సూచనలు కనిపిస్తాయి.

ప్రస్తుతం ఆ ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనలో ఉన్నారు. అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. అయితే ఈ కాల్పుల విరమణ కొనసాగితే, మానవహాని తగ్గుతుంది. ప్రజలు క్రమంగా భద్రతతో జీవించగలుగుతారు. విద్యా రంగంలో కూడా ఇదే పరిస్థితి. ఇప్పటి వరకు పాఠశాలలు మూతపడి విద్యార్థుల భవిష్యత్తు నిలిచిపోయింది. కానీ శాంతి చర్చలు కొనసాగితే, విద్యాసంస్థలు మళ్లీ ప్రారంభమవుతాయి. పిల్లలు తిరిగి పాఠశాలలకు వెళ్లే రోజులు దగ్గరపడతాయి.

ఆరోగ్య రంగంలో ఆసుపత్రులు ధ్వంసమయ్యాయి. మందుల కొరత ఏర్పడింది. అయినప్పటికీ శాంతి చర్చలు విజయవంతంగా కొనసాగితే వైద్యసేవలు తిరిగి అందుబాటులోకి వస్తాయి. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ లభిస్తుంది. వాణిజ్య రంగం, పర్యాటక రంగాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. అయితే ఈ కాల్పుల విరమణ స్థిరంగా కొనసాగితే వ్యాపార లావాదేవీలు తిరిగి ప్రారంభమవుతాయి. పర్యాటకులు ఆ ప్రాంతాలను సందర్శించేందుకు సిద్ధమవుతారు. స్థానిక ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరించబడుతుంది.

ప్రజల జీవితం కూడా క్రమంగా సాధారణ స్థితికి చేరుతుంది. ఇప్పటివరకు రాత్రి సమయంలో కూడా భయంతో బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. కానీ శాంతి చర్చల ద్వారా భద్రతా వ్యవస్థ బలపడితే ప్రజలు స్వేచ్ఛగా జీవించగలుగుతారు.

ఇది పూర్తిస్థాయి శాంతికి ఒక ప్రారంభం మాత్రమే. ఇరాన్ మరియు ఇజ్రాయెల్ నాయకులు పరస్పర నమ్మకాన్ని పెంచుకుంటే, సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమవుతుంది. అప్పుడే శాశ్వతంగా యుద్ధం సంభవించకుండా చూడవచ్చు. ప్రపంచదేశాలు ఈ ప్రకటనను స్వాగతించాయి. ఐక్యరాజ్యసమితి, యూరోపియన్ యూనియన్, ఇతర దేశాల నాయకులు శాంతికి దోహదపడేలా చర్యలు తీసుకుంటున్నారు. దీనివల్ల ప్రపంచం మొత్తం ఆర్థికంగా, సామాజికంగా లాభపడే అవకాశాలు పెరిగాయి.

ముఖ్యంగా భారతదేశానికి ఇది శుభవార్తే. ఎందుకంటే భారత్ ఎక్కువగా గల్ఫ్ ప్రాంతం నుంచే చమురు దిగుమతి చేసుకుంటుంది. శాంతి కొనసాగితే చమురు సరఫరా మెరుగవుతుంది. దాంతో భారత్‌లో ఇంధన ధరలు తగ్గే అవకాశముంది. ప్రజల ఖర్చులు తగ్గుతాయి.

విద్యార్థులకు విదేశాల్లో చదువుకునే అవకాశాలు మెరుగుపడతాయి. అంతర్జాతీయ విద్యా మార్పిడి కార్యక్రమాలు తిరిగి ప్రారంభమవుతాయి. పర్యాటక రంగానికి ఊపొస్తుంది. ఆరోగ్య రంగంలో ప్రపంచ దేశాలు కలిసి పనిచేస్తే, ఆ ప్రాంతంలో వైద్యసేవలు తిరిగి స్థిరపడతాయి. ప్రజలకు ఆరోగ్య భద్రత కలుగుతుంది.


ఇరాన్ – ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలకు విరామంగా వచ్చిన ఈ కాల్పుల విరమణ కేవలం ఒక ప్రకటన మాత్రమే కాదు, మానవాళి భవిష్యత్తును రక్షించేందుకు తీసుకున్న ముఖ్యమైన ముందడుగు. ఇది తాత్కాలికంగా ఉన్నా, దీన్ని శాశ్వత శాంతికి దారితీసే మార్గంగా మలచుకోవాల్సిన బాధ్యత ప్రతి దేశానిది, ప్రతి నాయకుడిది, ప్రతి మనిషిదీ.

ఈ కాల్పుల విరమణతో ప్రపంచ వ్యాప్తంగా శాంతిని కోరుకునే ప్రజలందరికీ కొత్త ఆశ సృష్టి అయ్యింది. ఇప్పటికిప్పుడు అన్నీ సమస్యలు పరిష్కారమవ్వలేవు. కానీ ఇది మొదటి మెట్టు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ప్రపంచ దేశాలు శాంతి స్థాపన కోసం కలిసికట్టుగా పనిచేయాలి.

ఈ పరిణామం వల్ల ప్రజల జీవితాల్లో భయం తొలగిపోతుంది. సామాజిక కార్యక్రమాలు మళ్లీ ప్రారంభమవుతాయి. సాంస్కృతిక, కళల రంగాలకు చైతన్యం వస్తుంది. వ్యాపారవేత్తలకు భరోసా ఏర్పడుతుంది. దీనితో పాటు, నాయకులు పరస్పర సమస్యలను శాంతియుతంగా పరిష్కరించేందుకు ప్రయత్నించాలి. అప్పుడే శాశ్వత శాంతి సాధ్యమవుతుంది. ప్రపంచం అంతటా అభివృద్ధి మార్గంలో సాగుతుంది. ఇది ఒక ప్రారంభ విజయమే కానీ పూర్తి విజయానికి ప్రయత్నాలు కొనసాగించాలి. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని మానవాళి శాంతి, భద్రత కోసం కృషి చేయాలి. అప్పుడే ఈ కాల్పుల విరమణ ఒక చారిత్రాత్మక మలుపుగా నిలుస్తుంది.

ఈ విరమణ ప్రకటించిన వెంటనే అంతర్జాతీయ మార్కెట్లలో కొంత స్థిరత కనిపించింది. చమురు ధరలు క్రమంగా అదుపులోకి వచ్చే ఆశలు మొదలయ్యాయి. గల్ఫ్ ప్రాంతానికి చెందిన ప్రజలు మళ్లీ భద్రతతో జీవించగలమనే నమ్మకాన్ని పొందుతున్నారు. విద్యార్థులు తిరిగి పాఠశాలల దిశగా అడుగులు వేయగలుగుతారు. వ్యాపార రంగం, పర్యాటక రంగం తిరిగి ఊపందుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

కానీ, ఇది యుద్ధానికి పూర్తిస్థాయి ముగింపు కాదు. ఇది ఒక అవకాశం మాత్రమే. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఇరాన్ మరియు ఇజ్రాయెల్ పరస్పర విశ్వాసాన్ని పెంచుకోవాలి. సమస్యల పరిష్కారానికి శాంతియుత మార్గాన్ని ఎంచుకోవాలి. అంతర్జాతీయ సమాజం ఈ ప్రయత్నానికి మద్దతుగా నిలవాలి. శాంతి అంటే కేవలం కాల్పుల విరమణ కాదు. అది ప్రజల మనసుల్లో భద్రతను, జీవితాల్లో స్థిరతను, భవిష్యత్తులో ఆశను అందించాలి. ఈ కాల్పుల విరమణ ఆ దిశగా తొలి మెట్టు కావాలి. యుద్ధపు చీకటిని తొలగించి శాంతి వెలుగును నింపే విధంగా ప్రతి దేశం, ప్రతి నాయకుడు, ప్రతి ప్రజా ప్రతినిధి పనిచేయాలి. అప్పుడే ఈ ప్రకటన వాస్తవమైన శాంతికి మార్గం అవుతుంది. అప్పుడే మానవతా విలువలు నిలుస్తాయి. ప్రపంచం అభివృద్ధి బాటలో దూసుకెళ్తుంది.



# రేవంత్ రెడ్డి తడబడుతున్నాడా?

■ హైదరాబాద్ అభివృద్ధిలో మూడు దిగ్గజ నాయకులు ■ రేవంత్ రెడ్డి తడబడుతున్నారా?
■ ఔటర్, రీజనల్ రింగ్ రోడ్ల ప్రభావం ■ కేసీఆర్ హయాంలో గ్లోబల్ మెట్రో హబ్‌గా హైదరాబాద్
■ రేవంత్ రెడ్డి - శక్తివంతమైన నగరానికి తగిన నాయకత్వం?

**తేజస్వి**
**హైదరాబాద్**

ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న టాప్ 10 నగరాల్లో హైదరాబాద్ స్థానం సంపాదించడం గర్వకారణం. నైట్ ఫ్రాంక్ ఇండియా మరియు ఇండియన్ ఇండస్ట్రీ సమాఖ్య సంయుక్తంగా విడుదల చేసిన తాజా నివేదిక దీన్ని స్పష్టం చేసింది. ఈ క్రమంలో హైదరాబాద్ అభివృద్ధి ప్రయాణాన్ని గత మూడుదశాబ్దాల్లో శాసించిన మూడు ముఖ్యమైన పాలకులు – నారా చంద్రబాబు నాయుడు, వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వారి పాలనల నేపథ్యంలో విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే ఎవ్వరూ ఊహించని తీరులో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకువచ్చి ముఖ్యమంత్రిగా ఎదిగిన రేవంత్ రెడ్డి మాత్రం తగిన స్థాయిలో హైదరాబాద్ వృద్ధిపై దృష్టి పెట్టలేకపోతున్నారన్న విమర్శలు తలెత్తుతూనే ఉన్నాయి.

**చంద్రబాబు నాయుడు నాయకత్వం:**

1995 నుండి 2004 వరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవిలో ఉన్నారు. ఆయనను 'సైబర్ నాయుడు' అని సంబోధించడానికి ముఖ్య కారణం, హైదరాబాద్ ను ఐటి రంగంలో అంతర్జాతీయ స్థాయికి చేర్చిన దార్శనిక విధానం. హైదరాబాద్ ను ఇండియా లో 'సైబరాబాద్'గా తీర్చిదిద్దిన ఘనత ఆయనదే.

చంద్రబాబు నాయుడు తన పాలనలో హైదరాబాద్ కు ఎన్నో ముఖ్యమైన ప్రాజెక్టులు తీసుకువచ్చారు. హైదరాబాద్ ఐటి రంగానికి పునాదులువేసిన హైటెక్ సిటీ ప్రాజెక్ట్ నేరవేర్చారు. మైక్రోసాఫ్ట్, ఒరాకిల్, గూగుల్ వంటి ఐటి దిగ్గజాలను హైదరాబాద్ కు ఆకర్షించగలిగారు. శంషాబాద్ లో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి పునాది వేసిన ఘనత చంద్రబాబుకే చెందుతుంది.

హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణ కోసం పెద్దఎత్తున రోడ్లు, ఫ్లైఓవర్స్ నిర్మాణానికి ప్రణాళికలు రచించారు. హైదరాబాద్ ను చుట్టు ప్రక్కల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఓ ఆర్ ఆర్ (ఔటర్ రింగ్ రోడ్ )ప్రాజెక్ట్ కు శ్రీకారం చుట్టారు. ఐటి పరిశ్రమకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించారు. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి స్పెషల్ ఎకనామిక్ జోన్లు, ప్రత్యేక విధానాలను రూపొందించారు. చంద్రబాబు నాయుడు దృఢమైన దూరదృష్టితో హైదరాబాద్ ను సాంకేతిక, పారిశ్రామిక రంగాల్లో దేశానికి ఆదర్శంగా మార్చారు. ఆయన పాలన సమయంలో హైదరాబాద్ ఐటి రంగంలో, బహుళజాతి కంపెనీల కేంద్రంగా మారడం జరిగింది.

**వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి పాలనలో హైదరాబాద్ అభివృద్ధి:**

హైదరాబాద్ నగరం అభివృద్ధిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చరిత్రలో ప్రత్యేక స్థానం కలిగి ఉన్నారు. 2004లో ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన వెంటనే ఆయన దృష్టి నేరుగా హైదరాబాద్ మీదే నిలిచింది. ఆయన పాలనలో ఈ నగర అభివృద్ధికి బలమైన ప్రణాళికలు రూపొందించబడ్డాయి. రాజధానిగా హైదరాబాద్ ఉన్న నేపథ్యంలో నగరాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంలో వైఎస్సార్ కీలక పాత్ర పోషించారు.

అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్లు హైదరాబాద్ ను తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ఆయన అనేక కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా రోడ్లు, మౌలిక సదుపాయాలు, హౌసింగ్, విద్య, ఆరోగ్యం రంగాల్లో విస్తృతమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. వైఎస్సార్ పాలనలో హైదరాబాద్ నగర రవాణా వ్యవస్థకు గణనీయమైన ప్రోత్సాహం లభించింది. హైదరాబాద్ సిటీ రోడ్డు నెట్‌వర్క్‌ను విస్తరించారు. అనేక వంతెనలు, ఫ్లైఓవర్స్ నిర్మించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం ఆధునిక పరిజ్ఞానం తీసుకొచ్చారు. ముఖ్యంగా నగరంలో బస్సు సర్వీసులు మెరుగుపరచబడ్డాయి. పలు కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్, కెమెరాల ఏర్పాట్లు జరిగాయి.

వైద్య రంగంలో నగర ప్రజల కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారు. దీని ద్వారా పేదలకు అత్యవసర శస్త్రచికిత్సలు, ఖరీదైన వైద్యం ఉచితంగా అందుబాటులోకి వచ్చింది. దీంతో నగరంలోని మధ్యతరగతి, పేద ప్రజలకు ఆరోగ్య భద్రత పెరిగింది. అనేక ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేశారు. కొత్త ఆసుపత్రుల నిర్మాణానికి నిధులు కేటాయించారు.

విద్యా రంగంలో హైదరాబాద్ లోని పాఠశాలలు, కళాశాలలకు ఆధునిక సదుపాయాలు కల్పించారు. విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫాంలు, వసతి గృహాల ఏర్పాటు జరిగింది. బాలికల విద్యను ప్రోత్సహించేందుకు ప్రత్యేక పథకాలు అమలు చేశారు.

హైదరాబాద్ ను సుందరంగా తీర్చిదిద్దే ఉద్దేశంతో పార్కులు, పచ్చదన ప్రాంతాల అభివృద్ధి చేపట్టారు. నగర శానిటేషన్, తాగునీరు, డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరిచేలా చర్యలు తీసుకున్నారు. నగరంలోని నీటి చెరువుల పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి పెట్టారు.

పేదలకు ఇళ్ల నిర్మాణానికి పెద్ద ఎత్తున పథకాలు అమలు చేశారు. నగర పరిధిలో చాలా మంది నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ల కల్పన దిశగా ప్రణాళికలు రూపొందించారు. అనేక కాలనీల అభివృద్ధి జరిగింది.

ఐటీ రంగంలోనూ వైఎస్సార్ ప్రత్యేక ప్రోత్సాహం అందించారు. హైటెక్ సిటీ, సైబరాబాద్ పరిధిలో ఐటీ కంపెనీల స్థాపనకు సౌకర్యాలు కల్పించారు. విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు సహకరించారు. ఐటీ ఉద్యోగావకాశాలు గణనీయంగా పెరిగాయి.

అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి మద్దతు ఇచ్చారు. శంషాబాద్ లో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ నిర్మాణాన్ని వేగవంతం చేశారు. ఈ ఎయిర్ పోర్ట్ నగరానికి ప్రపంచం నలుమూలల నుంచి కనెక్టివిటీ అందించడంలో కీలకంగా నిలిచింది.

హైదరాబాద్ పరిసరాల్లోని దుర్బల వర్గాల అభివృద్ధికి దృష్టిపెట్టారు. విద్య, ఉపాధి, ఆరోగ్య కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలకే కాకుండా నగరంలోని వెనుకబడిన ప్రాంతాల్లో కూడా అమలయ్యాయి.

మొత్తానికి, వైఎస్సార్ పాలనలో హైదరాబాద్ నగరానికి నేరుగా విస్తృతమైన అభివృద్ధి కల్పించబడింది. మౌలిక సదుపాయాలు, రవాణా, ఐటీ రంగం, ఆరోగ్య, విద్య, హౌసింగ్ రంగాల్లో నగరానికి అత్యంత కీలకమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడింది. ఈ ఆధునిక ప్రణాళికల వల్ల నగరానికి ఉన్నత స్థాయి గుర్తింపు లభించింది.

హైదరాబాద్ నగర అభివృద్ధిలో కేసీఆర్ పాలన ప్రత్యేక స్థానం సంపాదించింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ రాష్ట్రానికి మొట్టమొదటి ముఖ్యమంత్రి అయ్యారు. ఆ వెంటనే హైదరాబాద్ ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. తెలంగాణ ఏర్పాటుతో పాటు, హైదరాబాద్ ను అంతర్జాతీయ గుర్తింపు కలిగిన మెట్రోపాలిటన్ సిటీగా అభివృద్ధి చేయడంలో ఆయన కృషి మరువలేనిది.

మొదటిగా మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కేసీఆర్ పాలన దృష్టి సారించింది. జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్లు, వంతెనలు, జలవనరులు, పారిశుద్ధ్యం వంటి విభాగాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టారు. ప్రత్యేకించి మిషన్ భగీరథ ద్వారా నగరానికి శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి తీసుకొచ్చారు. చెరువుల ప్రక్షాళన, నాలాల శుభ్రత, డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరిచారు. హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు మెట్రో రైలు ప్రాజెక్ట్‌ను కేసీఆర్ వేగంగా పూర్తిచేశారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రస్తుతం నగర రవాణాకు ప్రధాన రూపురేఖను ఇచ్చింది. ఫ్లైఓవర్స్, అండర్ పాస్‌లు నిర్మించి ట్రాఫిక్ నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టారు. అలాగే, ఔటర్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్‌ను పూర్తిచేసి, నగర పరిధిని విస్తరించేలా చర్యలు తీసుకున్నారు.

ఐటీ రంగ అభివృద్ధికి కేసీఆర్ పూనుకున్నారు. హైదరాబాద్ ను గ్లోబల్ ఐటీ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో టి–హబ్, టాస్క్ వంటి సంస్థలను ఏర్పాటు చేశారు. దీంతో స్టార్టప్‌లకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం లభించింది. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్, యాపిల్ వంటి బహుళజాతి కంపెనీలు తమ కార్యకలాపాలను హైదరాబాద్ లో విస్తరించాయి.

ఫార్మా రంగంలోనూ కేసీఆర్ కీలక ప్రణాళికలు రూపొందించారు. ప్రపంచస్థాయి ఫార్మాసిటీ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. దీంతో హైదరాబాద్ ఔషధ, బయోటెక్ రంగాల్లో ముఖ్య కేంద్రంగా ఎదిగింది. ఫార్మాసిటీ ద్వారా వేలాది ఉద్యోగాలు, పెట్టుబడులు నగరానికి వచ్చాయి. పర్యాటక అభివృద్ధికి కేసీఆర్ ప్రాధాన్యత ఇచ్చారు. హుస్సేన్ సాగర్, ట్యాంక్‌బండ్, చార్మినార్, గోల్కొండ కోట వంటి చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి చేసి, నగరాన్ని మరింత అందంగా తీర్చిదిద్దారు. పార్కులు, సుందరీకరణ పనులు చేపట్టి పర్యాటకులను ఆకర్షించేలా మార్చారు.

పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం కేసీఆర్ పాలనలో పెద్ద ఎత్తున జరిగింది. లక్షలాది మంది నిరుపేదలకు ఉచితంగా నివాసాలు కల్పించారు. విద్య, ఆరోగ్య, ఉపాధి రంగాల్లో నగరానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా గరిబులకు జీవన భద్రత కల్పించారు.

గ్లోబల్ బిజినెస్ సమ్మిట్‌లు, పెట్టుబడుల ఆకర్షణ కార్యక్రమాల ద్వారా నగరానికి వాణిజ్య పెట్టుబడులను తెచ్చారు. నిర్మాణ రంగం, ఐటీ, రియల్ ఎస్టేట్ రంగాల్లో భారీ ప్రగతి నమోదైంది. దీంతో హైదరాబాద్ ఆర్థికంగా దృఢంగా ఎదిగింది.

మొత్తానికి, కేసీఆర్ పాలనలో హైదరాబాద్ సమగ్ర అభివృద్ధి దిశగా సాగింది. ఐటీ, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పర్యాటకం, సామాజిక సంక్షేమం వంటి రంగాల్లో నగరం ముందుకు వెళ్లింది. ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతు న్న టాప్–10 నగరాల్లో హైదరాబాద్ స్థానం సంపాదించడంలో కేసీఆర్ పాలన ప్రధాన పాత్ర పోషించింది.

హైదరాబాద్ నగరం అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలిస్తే, మూడు ముఖ్య నాయకులు ప్రత్యేక గుర్తింపు పొందారు. నారా చంద్రబాబు నాయుడు ఐటీ రంగానికి పునాదులు వేసి, సైబరాబాద్ నిర్మాణంతో నగరానికి ప్రపంచస్థాయిలో తొలి గుర్తింపును తెచ్చారు. హైటెక్ సిటీ, ఐటి కారిడార్ లాంటి ప్రాజెక్టులతో హైదరాబాద్ ను టెక్నాలజీ కేంద్రంగా మార్చే దిశగా ముందడుగు వేశారు.

వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి పాలనలో నగరానికి నేరుగా మౌలిక సదు–పాయాలు, ఆరోగ్యశ్రీ, ఇళ్ల నిర్మాణం, విద్య, పార్కులు వంటి సామాజిక సంక్షేమ కార్యక్రమాలు గణనీయంగా అమలయ్యాయి. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం పూర్తయి నగరానికి అంతర్జాతీయ కనెక్టివిటీ ఏర్పడింది. పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడంలో వైఎస్సార్ కీలకంగా నిలిచారు.

కేసీఆర్ పాలనలో హైదరాబాద్ ను గ్లోబల్ మెట్రోపాలిటన్ నగరంగా తీర్చిదిద్దే దిశగా ఐటీ, ఫార్మా, మౌలిక సదుపాయాలు, మెట్రో రైలు, డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం వంటి రంగాల్లో విస్తృత అభివృద్ధి జరిగింది. గ్లోబల్ సంస్థల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, పర్యాటక, పరిశ్రమ, రవాణా రంగాల్లో నగరానికి భారీ ప్రోత్సాహం లభించింది.

**రేవంత్ పాలన ప్రశ్నార్థకంగా మారిందా?**

ఇంత అభివృద్ధి సాధించిన హైదరాబాద్ కు ఇప్పుడు ఒక యువ నాయకుడు వచ్చాడు. అతనే రేవంత్ రెడ్డి. అసలు కాంగ్రెస్ ఉనికి అసాధ్యం అనుకున్న తెలంగాణాలో తెలంగాణా ఉద్యమ పార్టీగా ఆవిర్భవించిన కెసి ఆర్ పార్టీతో యుద్ధం చేసి గెలిచాడు. ఎన్నో కేసులు పెట్టినా తట్టుకుని నిలబడ్డాడు. కానీ పాలనలో మాత్రం ఎందుకో తడబడుతున్నాడేమో అనిపిస్తుంది. ఒక పక్కన బిసి రిజర్వేషన్ల విషయంలో కావొచ్చు,కామారెడ్డి డిక్లరేషన్ కావొచ్చు ,పార్టీ అంతర్గత కలహాలు కావొచ్చుబీఅంతటా కొంత ప్రతికూలతే కనిపిస్తుంది.

ఔటర్ రింగ్ రోడ్ ,రీజినల్ రింగ్ రోడ్ ఇప్పుడు హైదరాబాద్ గతినే మార్చేస్తున్నాయి. హైదరాబాద్ నగర అభివృద్ధిలో ఔటర్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్ ఎంతో కీలకమైనది. నగరాన్ని చుట్టు ప్రక్కలుగా కప్పేసేలా నిర్మించిన ఈ రహదారి ద్వారా నగరానికి వచ్చే వాహనాలు, ప్రత్యేకించి భారీ ట్రక్కులు, ఇతర రవాణా వాహనాలు నేరుగా నగరంలోని రద్దీ కూడళ్లలోకి రాకుండా, బయటే తిరిగి వెళ్లే సౌకర్యం కల్పించారు. దీనివల్ల నగరానికి ట్రాఫిక్ ఒత్తిడి తగ్గింది. రోడ్లపై భారం తగ్గడంతో ప్రయాణ సమయం మితమైంది. ప్రత్యేకించి శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే వారికి ఇది ఎంతో ఉపయోగపడుతోంది.

ఔటర్ రింగ్ రోడ్ ద్వారా హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతోంది. కొత్త పారిశ్రామిక ప్రాంతాలు, వాణిజ్య సంస్థలు, నివాస కాలనీలు ఏర్పడుతున్నాయి. దీనివల్ల ఉద్యోగ అవకాశాలు పెరిగాయి. ఇంతకు ముందు నగరానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా, నగర శివార్లలోనే పరిశ్రమలు, సంస్థలు పెరగడంతో ప్రజలకు ప్రయాణం తక్కువ అయింది. దీనివల్ల కాలుష్యం కూడా కొంత మేర తగ్గింది.

ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణం పూర్తయ్యే కొద్దీ రియల్ ఎస్టేట్ రంగం వేగంగా అభివృద్ధి చెందింది. ఆ ప్రాంతాల్లో భూముల విలువలు గణనీయంగా పెరిగాయి. ఇది నగర విస్తరణకు దోహదం చేసింది. కొత్త నివాస ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. ఇక, రవాణా వ్యవస్థ మరింత చక్కదిద్దబడింది.

ఔటర్ రింగ్ రోడ్ తరువాత ఇప్పుడు రీజనల్ రింగ్ రోడ్ పై ప్రభుత్వ దృష్టి ఉంది. ఇది ఔటర్ రింగ్ రోడ్ కంటే ఇంకా బయటగా నగరాన్ని చుట్టుపక్కల మరింత విస్తారంగా నిర్మించబోతున్నారు. ఇది పూర్తిగా పూర్తయితే నగరానికి గల్ఫ్ దేశాలు, ఇతర రాష్ట్రాల మధ్య రవాణా మరింత వేగంగా జరుగుతుంది. అలాగే, నగర శివార్ల గ్రామాలకు కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయి.

రీజనల్ రింగ్ రోడ్ ద్వారా జిల్లాల మధ్య సంబంధాలు మెరుగవుతాయి. రైతులకు తమ పంటలను నగరానికి, ఇతర ప్రాంతాలకు సులభంగా తీసుకెళ్లే అవకాశాలు లభిస్తాయి. దాని వల్ల వ్యవసాయ దిగుబడి విలువ పెరుగుతుంది. ఇదే సమయంలో పారిశ్రామిక అభివృద్ధి కూడా వేగంగా జరుగుతుంది.

ఔటర్ రింగ్ రోడ్, రీజనల్ రింగ్ రోడ్ రెండు కలిసి హైదరాబాద్ నగరానికి అద్భుతమైన రవాణా వ్యవస్థను అందిస్తున్నాయి. ఇవి పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందినప్పుడు నగరానికి వచ్చే భవిష్యత్ సవాళ్లు తక్కువవుతాయి. ట్రాఫిక్, కాలుష్యం, రద్దీ సమస్యలు తగ్గుతాయి. నగర అభివృద్ధికి అవసరమైన భూములు, మౌలిక సదుపాయాలు విస్తరిస్తాయి. మొత్తంగా చెప్పాలంటే, ఈ రెండు రహదారి ప్రాజెక్టులు హైదరాబాద్ ను దేశంలోనూ,ప్రపంచంలో కూడా మరింత ప్రగతి దిశగా నడిపిస్తాయి. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా హైదరాబాద్ మరింత ఎదగడానికి ఇవి పెద్ద శక్తిగా నిలవనున్నాయి.

ఇంత శక్తి ఉన్న హైదరాబాద్ ని పూర్తి స్థాయి ప్రగతి దిశగా నడిపించడంలో మాత్రం రేవంత్ వైఫల్యం కనిపిస్తుంది. కానీ ఒక యువ ముఖ్య మంత్రిగా,దేనికి తగ్గకుండా తెగువ చూపే మంత్రిగా ఒక ప్రత్యేక ముద్ర వేస్తున్న రేవంత్ రెడ్డి తన సలహా మండలిని కావొచ్చుబీ ప్రణాళిక నేపథ్యంలో కావొచ్చు కొంత సంస్కరణల దిశగా నిలవకపోతే ఈ హైదరాబాద్ అనే అక్షయ పాత్ర కుచేలుని గిన్నెలానే మిగిలిపోతుంది.

రేవంత్….ఇకనైనా మేలుకో!

# మాతృత్వానికి నవశకం: ఉమాదేవి వెర్సెస్ తమిళనాడు తీర్పు!

**జనక మోహన రావు దుంగ**
**8247045230**

మనదేశంలో ఉద్యోగినుల హక్కుల పరిరక్షణకు, ముఖ్యంగా మాతృత్వపు హక్కుల విషయంలో సుప్రీంకోర్టు మే 23, 2025న ఇచ్చిన కె. ఉమాదేవి వెర్సెస్ తమిళనాడు ప్రభుత్వం కేసులో చారిత్రాత్మక తీర్పుతో గణనీయమైన ముందడుగు పడింది. ఆర్థిక, మాతృత్వ హక్కుల పరిధిని నేరుగా ప్రస్తావించి విస్తరించింది. ఇది మహిళల పునరుత్పత్తి స్వేచ్ఛకు, కార్యాలయ గౌరవానికి పెద్ద పీట వేసింది.

పూర్వాపరాలు:ఈ కేసు కె. ఉమాదేవి అనే ఉద్యోగిని చుట్టూ తిరిగింది. ఆమె తన రెండవ వివాహం తర్వాత జన్మించిన మూడవ బిడ్డకు ప్రసూతి సెలవు కోరారు. తమిళనాడు ప్రభుత్వం ఆమె అభ్యర్థనను నిరాకరించింది. సుప్రీంకోర్టు తన ఇటీవలి తీర్పులో శ్రీమతి ఉమాదేవికి స్పష్టంగా అనుకూలంగా నిలిచింది. అటువంటి వివక్షాపూరిత వ్యాఖ్యానాలను కొట్టివేసింది. పిల్లల సంఖ్య లేదా వివాహ పరిస్థితుల ఆధారంగా ప్రసూతి సెలవును నిరాకరించడం లేదా పరిమితం చేయడం కుదరదని కోర్టు స్పష్టం చేసింది. ప్రసూతి ప్రయోజనాలు ఒక మహిళ పునరుత్పత్తి హక్కులలో, ప్రాథమిక గౌరవంలో, రాజ్యాంగంలోని అధికరణ 21 ప్రకారం హామీ ఇవ్వబడిన ఆరోగ్య హక్కులో అంతర్భాగమని నొక్కి చెప్పింది. అటువంటి వివక్షాపూరిత నియమాలు మహిళలపై "అన్యాయమైన భారాన్ని" సృష్టిస్తాయని, వారి కెరీర్ లేదా కుటుంబం మధ్య ఎంపిక చేసుకోవలసి వస్తుందని, లేదా వారి పునరుత్పత్తి నిర్ణయాలు తీసుకునే హక్కును అణగదొక్కుతాయని తీర్పు నొక్కి చెప్పింది. 1961 నాటి ప్రసూతి ప్రయోజన చట్టం :సాధారణంగా " ఇద్దరు కంటే తక్కువ మంది జీవించి ఉన్న పిల్లలు" ఉన్న మహిళలకు మాత్రమే ప్రసూతి ప్రయోజనాలను పరిమితం చేసే ప్రస్తుత నిబంధనలు దీనికి కారణం. అనేక రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సేవలలో సాధారణంగా ఉండే ఈ విధానం, వివక్షాపూరితమైనదిగా, ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేదిగా చాలా కాలంగా వివాదాస్పదంగా ఉంది.

ఇప్పటివరకు భారతదేశంలో ప్రసూతి హక్కులు ప్రధానంగా 1961 నాటి ప్రసూతి ప్రయోజన చట్టం ద్వారా నిర్వహించబడుతున్నాయి. ఇది గర్భధారణ సమయంలో, తరువాత పని చేసే మహిళలకు కొన్ని రక్షణలు,

ప్రయోజనాలను నిర్ధారిస్తుంది . ఈ చట్టం వేతనంతో కూడిన సెలవు, తొలగింపు నుండి రక్షణ, ప్రసవానికి సంబంధించిన ఇతర ప్రయోజనాలను అందిస్తుంది. సెలవు తర్వాత వారు అదే లేదా సమానమైన స్థానానికి తిరిగి రావడానికి హామీ ఇస్తుంది.

తీర్పు యొక్క ప్రభావాలు:ఈ తీర్పు భారతదేశంలో ఆర్థిక మాతృత్వ హక్కుల స్వరూపంపై లోతైన, తక్షణ ప్రభావాలను చూపుతుంది.

ప్రభుత్వ ఉద్యోగులకు విస్తృత అర్హత: " ఇద్దరు పిల్లల నిబంధన" లేదా ఇలాంటి ఆంక్షల వల్ల గతంలో పరిమితులు ఎదుర్కొన్న ప్రభుత్వ ఉద్యోగినులపై దీని ప్రభావం చాలా ప్రత్యక్షంగా ఉంటుంది. ఈ తీర్పు ఇప్పుడు వారికి జీవించి ఉన్న పిల్లల సంఖ్య లేదా వైవాహిక సందర్భంతో సంబంధం లేకుండా ప్రసూతి ప్రయోజనాలను పొందేందుకు అనుమతిస్తుంది. వారి జీవితంలో కీలకమైన సమయంలో ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. పునరుత్పత్తి హక్కులకు పటిష్టత: ఈ తీర్పు ప్రసూతి ప్రయోజనాలను కేవలం సేవా నిబంధన నుండి ఒక మహిళ పునరుత్పత్తి స్వేచ్ఛ యొక్క ప్రాథమిక అంశంగా ఉన్నతీకరించింది. అధికరణలు 14 (చట్టం ముందు సమానత్వం) మరియు 21 (జీవించే హక్కు వ్యక్తిగత స్వేచ్ఛ)తో దీనిని అనుసంధానించడం ద్వారా కోర్టు మాతృత్వ అర్హతలకు బలమైన రాజ్యాంగ ఆధారాలను అందించింది.

విస్తృత అనువర్తనానికి పూర్వనిర్ణయం: ఈ నిర్దిష్ట కేసు ప్రభుత్వ ఉద్యోగినికి సంబంధించినది అయినప్పటికీ సుప్రీంకోర్టు స్పష్టం చేసిన బలమైన రాజ్యాంగ సూత్రాలు ఇతర రంగాలలో, ప్రైవేట్ రంగంతో సహా ఇలాంటి వివక్షాపూరిత పద్ధతులను సవాలు చేయడానికి గణనీయ–మైన పూర్వనిర్ణయంగా ఉపయోగపడతాయి. పిల్లల సంఖ్య ఆధారంగా ప్రసూతి ప్రయోజనాలను పరిమితం చేయడానికి ప్రయత్నించే ఏ సంస్థ అయినా ఇప్పుడు గణనీయమైన చట్టపరమైన సవాలును ఎదుర్కొంటుంది. కార్యశక్తిలో లింగ సమానత్వాన్ని పెంపొందించడం: కుటుంబ పరిమాణం ఆధారంగా ప్రసూతి ప్రయోజనాలను నిరాకరించడం తరచుగా మహిళలను, ముఖ్యంగా పునర్వివాహం చేసుకున్న లేదా వివిధ కారణాల వల్ల ఎక్కువ మంది పిల్లలను కలిగి ఉన్న వారిని అసమానంగా ప్రభావితం చేస్తుంది. ఈ తీర్పు ఒక కీలకమైన అడ్డంకిని తొలగించి ఉద్యోగంలో ఎక్కువ లింగ సమానత్వాన్ని ప్రోత్సహిస్తుంద. తల్లులుగా తమ పాత్రలను నిర్వర్తించినందుకు మహిళలు శిక్షించబడకుండా చూస్తుంది.

విధాన సమీక్షకు పిలుపు: ఈ తీర్పు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు, అలాగే ప్రైవేట్ సంస్థలకు, సుప్రీంకోర్టు తీసుకున్న ప్రగతిశీల వైఖరికి అనుగుణంగా వారి ప్రస్తుత ప్రసూతి సెలవు విధానాలను సమీక్షించి, సవరించాల్సిన అవసరాన్ని ప్రభావవంతంగా సూచిస్తుంది. పిల్లల సంఖ్య ఆధారంగా వివక్ష చూపించే విధానాలు ఇప్పుడు రాజ్యాంగపరంగా దుర్బలమైనవి.

సవాళ్లు:అయితే సవాళ్లు ఇంకా ఉన్నాయి. ఈ తీర్పు శ్రామిక శక్తిలో ఒక వర్గం కోసం ఒక కీలకమైన వివక్షాపూరిత అంశాన్ని అసంఘటిత రంగాలలో పనిచేసే మహిళలకు ఆర్థిక మాతృత్వ హక్కుల విస్తృత సమస్య ఇలాంటి తీర్పుల ద్వారా ఎక్కువగా పరిష్కరించబడలేదు. భారతదేశంలో మహిళా శ్రామిక శక్తిలో ఎక్కువ మందిని కలిగి ఉన్న ఈ మహిళలకు అధికారిక యజమాని ఉద్యోగి సంబంధాలు లేవు, తత్ఫలితంగా, చెల్లింపు ప్రసూతి సెలవు, వైద్య బోనస్‌లు లేదా క్రెచె సౌకర్యాలు వంటి చట్టబద్ధమైన ప్రయోజనాలకు ప్రాప్యత లేదు. గర్భధారణ సమయంలో వారి దుర్బలత్వం తరచుగా వారిని ముందస్తుగా పనికి తిరిగి రావడానికి లేదా మరింత పేదరికంలోకి నెట్టడానికి బలవంతం చేస్తుంది.మే 23, 2025 నాటి ఈ తీర్పు మహిళల హక్కులను మాతృత్వం ఉద్యోగానికి అడ్డంకి కాకూడదని లేదా ఆర్థిక ఇబ్బందులకు కారణం కాకూడదని ధృవీకరిస్తుంది. ఇది ఆశకు ఒక మార్గదర్శిగా పనిచేస్తుంది. ప్రసూతి ప్రయోజనాల రక్షణ గొడుగును విస్తరిస్తుంది. భారతదేశానికి తదుపరి కీలకమైన చర్య ఏమిటంటే, ఈ ప్రగతిశీల తీర్పు స్ఫూర్తిని ఉపయోగించుకుని, మరింత సమ్మిళిత, సార్వత్రిక సామాజిక భద్రతా చట్రాలను రూపొందించడం, తద్వారా ఆర్థిక మాతృత్వ సహాయాన్ని అన్ని మహిళలకు విస్తరించడం, ప్రతి తల్లి, ఆమె పని రంగంతో సంబంధం లేకుండా, గౌరవంతో, ఆర్థిక భద్రతతో మాతృత్వాన్ని స్వీకరించగలదని నిర్ధారించడం. ఈ తీర్పు రాజ్యాంగపరమైన ప్రోత్సాహాన్ని అందిస్తుందిబీ ఇప్పుడు, శాసన, విధానపరమైన విభాగాలు దేశంలోని ప్రతి మహిళకు సమగ్ర ఆర్థిక మాతృత్వ హక్కులను వాస్తవం చేయడానికి అనుసరించాలి.

# బిజినెస్

## నాణ్యత కోసం బ్రాండెడ్ టీ ప్యాకేజింగ్ ఎంపిక

టీ కేవలం పానీయం కాకుండా, సాంస్కృతికమైన అనుభవంగా మారింది. ఈ నేపథ్యంలో, టీ యొక్క నాణ్యత, రుచి, సురక్షితతను కాపాడడానికి బ్రాండెడ్ టీ ప్యాకేజీలు కీలకంగా నిలుస్తున్నాయి. బ్రాండెడ్ టీలు నాణ్యత నియంత్రణ, ట్రేసబిలిటీ, మరియు భద్రతలో ఉన్నత ప్రమాణాలను పాటించడంతో పాటు, వినియోగదారులకు ప్రతి కప్పులోనూ స్థిరమైన రుచి అందించేలా చూస్తాయి.

ప్రముఖ టీ బ్రాండ్‌లు అధునాతన ప్యాకేజింగ్ విధానాలు ఉపయోగించి, తేమ, కాంతి, గాలితో వచ్చే నష్టాలను నివారిస్తాయి. ఇది టీ తాజాదనాన్ని నిలుపుతూ కల్తీ లేదా కలుషితానికి అడ్డుకట్ట వేస్తుంది. అంతేకాకుండా, ఈ బ్రాండెడ్ టీలు పుట్టిన ప్రాంతం, తోటల సమాచారం వంటి పారదర్శకతను కలిగి ఉండి, వినియోగదారులో నమ్మకాన్ని పెంచుతాయి.

ఈ కారణాల వల్ల, నాణ్యమైన టీ కోసం బ్రాండెడ్ ప్యాకేజీలను ఎంచుకోవడం వినియోగదారులకు ఆరోగ్యకరమైన, రుచికరమైన మరియు విశ్వసనీయమైన అనుభవాన్ని కలిగిస్తుంది. ఇది కేవలం ఓ ఉత్పత్తి కొనుగోలు మాత్రమే కాదు, నాణ్యతకు ఇచ్చే గౌరవానికి ప్రతీక.



బ్రాండెడ్ టీ ప్యాకేజీల ద్వారా వినియోగదారులకు కేవలం రుచి మాత్రమే కాదు, భద్రత, నమ్మకం మరియు గుణాత్మకత కలిగిన అనుభవం లభిస్తుంది. ఇవి విభిన్న వేరియంట్లలో, ఆరోగ్య ప్రయోజనాలను కలిగించే ఆవశ్యక రుచులతో అందించబడతాయి, ఉదాహరణకు గ్రీన్ టీ, హెర్బల్ టీ, లేదా స్పెషాలిటీ బ్లెండ్స్. ఇటువంటి ఎంపికలు బ్రాండెడ్ టీ మార్కెట్‌కి ప్రాముఖ్యతను తీసుకువచ్చి, వినియోగదారులు వారి ఆరోగ్య లక్ష్యాలకు అనుగుణంగా టీని ఎంచుకునే స్వేచ్ఛను ఇస్తాయి. కనుక, బ్రాండెడ్ టీ ప్యాకేజీలు కేవలం ఓ ఉత్పత్తి కాదు అవి ఒక నాణ్యతా జీవనశైలికి మార్గదర్శకంగా నిలుస్తాయి.

## టీచ్ ఫర్ ఇండియా 2026 ఫెలోషిప్

TEACH FOR INDIA

2026 టీచ్ ఫర్ ఇండియా బృందం చేరేందుకు ఫెలోషిప్ దరఖాస్తులు జులై 1, 2025 నుంచి అందుబాటులో ఉంటాయి లాభాపేక్షలేని విద్యా సమానత్వాన్ని కాపాడుతున్న టీచ్ ఫర్ ఇండియా, నేడు తన 2026 ఫెలోషిప్ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తులను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ప్రకటించింది. విద్యార్థుల జీవితాలను మార్చడానికి, కరుణ మరియు అంకితభావంతో భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దేందుకు ఫెలోషిప్ చేసే వారికి అవకాశం ఉంటుంది. టీచ్ ఫర్ ఇండియా కోహెూర్ట్ 2026 కోసం దరఖాస్తులు జులై 1, 2025 నుంచి అందుబాటులో ఉంటాయి.

టీచ్ ఫర్ ఇండియా ఫెలోషిప్ అనేది పరివర్తన కలిగించే రెండేళ్ల, పూర్తి సమయం చెల్లింపు కార్యక్రమం. ఇది విభిన్న నేపథ్యాల నుంచి అసాధారణ వ్యక్తులను ఒకచోట చేర్చి, భారతదేశం వ్యాప్తంగా 500 కన్నా ఎక్కువ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు మరియు 300 కంపెనీల నుంచి ఫెలోలను ఆకర్షిస్తుంది. ఎంపిక ప్రక్రియ కఠినమైనది కాగా, దేశంలోని అత్యంత తెలివైన, ఆశాజనకమైన యువ నాయకులలో కొంతమందిని ఆకర్షిస్తుంది. ఎంపిక చేసిన సభ్యులు సరసమైన ప్రైవేట్ పాఠశాలలు లేదా ఇంగ్లీష్-మీడియం ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి సమయం ఉపాధ్యాయులుగా పనిచేయడానికి కట్టుబడి ఉండాలి. ఇక్కడ, వారు భారతదేశంలోని అసమానతల సంక్లిష్టతల ద్వారా విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తారు. విద్యాపరమైన ప్రతికూలత మూల కారణాలను నేరుగా పరిష్కరిస్తారు. తరగతి గదికి మించి, ఫెలోషిప్ సానుభూతి, చురుకైన శ్రవణం, సంబంధాల నిర్మాణం వంటి కీలకమైన నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించి, గణనీయమైన వృత్తిపరమైన వృద్ధిని పెంపొందిస్తుంది.


ప్రస్తుతం, మా సముదాయం 1000 కన్నా ఎక్కువ మంది సభ్యులను కలిగి ఉంది. వీరందరూ ఉమ్మడి దృష్టితో ఐక్యంగా ఉన్నారు: విద్య ద్వారా మరింత కరుణ మరియు సమానమైన భారతదేశాన్ని నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నారు. టీచ్ ఫర్ ఇండియా ఫెలోషిప్‌ను నిజంగా ప్రత్యేకంగా నిలిపేది ప్రస్తుత ఎడ్యుకేషన్ ల్యాండ్‌స్కేప్‌లో గణనీయమైన మార్పును నడిపించేందుకు లభించే అసమానమైన అవకాశం.

## ఆంధ్రప్రదేశ్‌లో తొలి స్టోర్‌తో రివర్



విజయవాడ, జూన్ 23, 2025: ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీదారు, రివర్, విజయవాడలో తన మూడవ ఆంధ్రప్రదేశ్ స్టోర్‌ను ప్రారంభించింది. 1500 చదరపు అడుగుల విస్తీర్ణంలో, రివర్ స్టోర్, ఎన్‌టిఆర్ కాలనీ, శ్రీ లక్ష్మి మొబిలిటీతో కలిసి ప్రారంభించబడింది. రివర్ స్టోర్ వినియోగదారులకు ఇండి, యాక్సెసరీస్ మరియు వస్తువులతో సహా అన్ని రివర్ ఆఫర్‌ల గురించి ప్రత్యక్ష వీక్షణను అందిస్తుంది. రివర్‌కు ఆంధ్రప్రదేశ్‌లో తిరుపతి, విశాఖపట్నం మరియు విజయవాడ అంతటా మూడు స్టోర్‌లు ఉన్నాయి. విజయవాడ తర్వాత, రాష్ట్రంలోని నాల్గవ స్టోర్‌ను కాకినాడలో ప్రారంభించాలని కంపెనీ యోచిస్తోంది. 2026 నాటికి 100 కి పైగా నగరాల్లో తన ఉనికిని నెలకొల్పడానికి రివర్ ప్రస్తుతం భారతదేశం అంతటా తన జాతీయ విస్తరణను వేగవంతం చేస్తోంది. బలమైన పాన్-ఇండియా రిటైల్ మరియు సర్వీస్ నెట్‌వర్క్‌ను లక్ష్యంగా చేసుకుని కంపెనీ ముఖ్యంగా పశ్చిమ మరియు ఉత్తర భారతదేశంలో తన ఉనికిని పెంచుకుంటోంది. దక్షిణ భారతదేశంలో, రివర్ పాండిచ్చేరి, కాలికట్ మరియు ఇతరులలో కొత్త స్టోర్‌లతో తన విస్తరణను కొనసాగిస్తుంది. ఈ కంపెనీ బెంగళూరు, పూణే, చెన్నై, హైదరాబాద్, కొచ్చి, వెల్లూరు, విశాఖపట్నం మరియు మరిన్నింటిలో 27 స్టోర్‌లను నిర్వహిస్తోంది. రివర్ స్టోర్ ఎన్‌టిఆర్ కాలనీ ఒక ఉత్సాహభరితమైన వాతావరణాన్ని కలిగి ఉంది మరియు నదుల సారాన్ని ప్రేరేపించే బ్రాండ్ యొక్క సౌందర్యాన్ని ప్రదర్శించడానికి రూపొందించబడింది. స్టోర్ యొక్క సౌందర్యశాస్త్రం యొక్క ప్రధాన అంశం ఇండీ రోజువారీ జీవితంలో ఎలా కలిసిపోతుందో చిత్రీకరించే జాగ్రత్తగా రూపొందించబడిన నివాస స్థలం. కథనం రివర్ యొక్క నైతికతకు అనుగుణంగా ఉంటుంది, ప్రజలను వారు ఉన్న స్థానం నుండి వారు ఉండాలనుకునే స్థానానికి తీసుకువెళుతుంది. ఇండీ ధర ₹1,42,999 (ఎక్స్-షోరూమ్, విజయవాడ). వినియోగదారులు టెస్ట్ రైడ్‌ల కోసం స్టోర్‌ను సందర్శించవచ్చు, వస్తువులను బ్రౌజ్ చేయవచ్చు లేదా ఇండీని బుక్ చేసుకోవచ్చు. వారు www.riverindie.comలో టెస్ట్ రైడ్‌లను బుక్ చేసుకోవచ్చు లేదా ఆన్‌లైన్‌లో కొనుగోళ్లు చేయవచ్చు.

## ఒప్పో రెనో 14 సిరీస్ కోసం రణబీర్ కపూర్



నేషనల్, జూన్ 2025: ఒప్పో ఇండియా ఈరోజు తన కొత్త బ్రాండ్ ప్రచారాన్ని 'లైవ్ ది ఆవారా లైఫ్'ను ప్రారంభించింది, దీని కోసం రణబీర్ కపూర్ నటించిన టీజర్ చిత్రంతో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఒప్పో రెనో 14 సిరీస్‌ను ప్రారంభించింది. ఈ నటుడు - టైంలెస్ సినిమా నుండి ప్రేరణ పొంది - ప్రస్తుత క్షణంలో జీవించడానికి ఒక ఆధునిక మలుపును ఇవ్వడానికి ఐకానిక్ 'ఆవారా హూన్' స్ఫూర్తిని తిరిగి ఊహించుకుంటాడు.

ఈ చిత్రం రెనో 14 సిరీస్ యొక్క శక్తివంతమైన కెమెరా సామర్థ్యాల సంగ్రహావలోకనం అందిస్తుంది, ఆకట్టుకునే 3.5%శ% టెలిఫోటో పోర్ట్రెయిట్ కెమెరాను హైలైట్ చేస్తుంది. ఒక ఉల్లాసభరితమైన క్షణంలో, రణబీర్ తన ఫోన్‌లో ఇషాన్ ఖట్టర్, సిద్ధాంత్ చతుర్వేది మరియు పూజా హెగ్డే - అతని 'ఆవారా గ్యాంగ్' - ఉన్న ఫోటోను బహిర్గతం చేస్తాడు,యొక్క 'లైవ్ ది ఆవారా లైఫ్' ప్రచారం యొక్క తదుపరి అధ్యాయంలో రాబోయే సాహసాల గురించి తేలికైన టీజ్‌ను అందిస్తున్నాడు.

'ఆవారా లైఫ్' తనకు ఏమిటో ప్రతిబింబిస్తూ, రణబీర్ కపూర్ ఇలా పంచుకున్నాడు, "ఆవారా లైఫ్ అంటే కేవలం ప్రదేశాలకు వెళ్లడం గురించి కాదు - అది నిజంగా వాటిని అనుభూతి చెందడం గురించి. ఇది మీ హృదయాన్ని అనుసరించడం, ప్రతి మలుపులోనూ మిమ్మల్ని మీరు కలవడం మరియు ముఖ్యమైన వ్యక్తులకు మరియు అనుభవాలకు దగ్గరగా ఉండటం గురించి. రెనో 14 సిరీస్ నన్ను అలా చేయడానికి అనుమతిస్తుంది - నేను ఇష్టపడే దానితో ఉండటానికి మరియు ప్రతి క్షణంలో సజీవంగా ఉండటానికి."

త్వరలో విడుదల కానున్న రెనో 14 సిరీస్ 5%+% అత్యాధునిక సాంకేతికతను ప్రకృతిలో పాతుకుపోయిన డిజైన్ తత్వశాస్త్రంతో మిళితం చేస్తుంది. దాని ఏరోస్పేస్-గ్రేడ్ అల్యూమినియం ఫ్రేమ్, వన్-పీస్ స్కల్ప్టెడ్ గ్లాస్ బ్యాక్, అల్ట్రా-సన్నని స్క్రీన్ బెజెల్స్ మరియు అసాధారణమైన మన్నికతో, ఇది ప్రీమియం స్మార్ట్‌ఫోన్ డిజైన్‌కు కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుంది - ఇక్కడ సొగసైన సౌందర్యం నిర్మాణ సమగ్రతను కలుస్తుంది.

## సెన్సెక్స్ 700 పాయింట్లు పైకి ఆద్యంతం లాభాల్లో సూచీలు..



ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు చల్లారిన వేళ దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ రాణించాయి. చమురు ధరలు దిగిరావడమూ మన మార్కెట్ సూచీలకు కలిసొచ్చింది. అన్ని రంగాల షేర్లు రాణించగా.. ఐటీ, మీడియా రంగ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ షేర్లు కూడా ఒకటిన్నర శాతం మేర రాణించాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 700 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 25,250 స్థాయికి చేరువైంది.

అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలమైన సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 82,448.80 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,055.11) వద్ద ఓ మోస్తరు లాభాల్లో ప్రారంభమైందది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 82,815.91 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 700 పాయింట్ల లాభంతో 82,755.51 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 200 పాయింట్ల లాభంతో 25,244.75 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.07గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బీఈఎల్, కోటక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. టైటాన్, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 67.60 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3340

## 2029 నాటికి భారతదేశంలోని మిలియనీర్ల సంఖ్య 55% పెరగనుంది

BOSTON CONSULTING GROUP

బిసిజి గ్లోబల్ వెల్త్ రిపోర్ట్ 2025 ప్రకారం, భారతదేశం ఆర్థిక సంపదలో అసాధారణ పెరుగుదలను ఎదుర్కొంటోంది, ఇది విస్తృత ఆసియా-పసిఫిక్ (ఎపిఎసి) ప్రాంతాన్ని అధిగమిస్తోంది. 2023 మరియు 2024 మధ్య, భారతదేశ ఆర్థిక సంపద 10.8% పెరిగింది, ఎపిఎసి యొక్క 7.3%తో పోలిస్తే. 2024 నుండి 2029 వరకు డాలర్ మిలియనీర్లలో 55% పెరుగుదల అంచనాతో, భారతదేశం ప్రపంచ సంపద సృష్టి శక్తి కేంద్రంగా మారనుంది. ఈ వృద్ధి మిలీనియల్ వ్యవస్థాపకులు, మొదటిసారి సంపద సృష్టికర్తలు మరియు సంపద నిర్వహణ సేవలకు డిమాండ్‌ను పెంచుతున్న పెరుగుతున్న మధ్యతరగతి ప్రజలచే నడపబడుతుంది.

సంపద వృద్ధికి సాంప్రదాయ పద్ధతులు - మార్కెట్ పనితీరు మరియు సలహాదారుల నియామకం వంటివి - ఇకపై సరిపోవని నివేదిక హైలైట్ చేస్తుంది. ముఖ్యంగా భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో ఎపిఎసి లోని సంస్థలు, గత దశాబ్దంలో నిర్వహణలో ఉన్న ఆస్తులలో (ఓయుఎం) 50% సేంద్రీయ వృద్ధిని సాధించాయి, ఇది యూరప్ మరియు ఉత్తర అమెరికాలో కంటే చాలా ఎక్కువ. ఈ వేగాన్ని కొనసాగించడానికి, సంపద నిర్వాహకులు తెలివైన ప్రాస్పెక్టింగ్, క్లయింట్ ప్రొఫైలింగ్ మరియు వ్యక్తిగతీకరించిన ఆర్థిక ప్రణాళిక కోసం జనరల్ ఎఐ -ఆధారిత సాధనాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ సాంకేతికతలు గణనీయమైన ఫలితాలను చూపించాయి, ప్రారంభ స్వీకర్తలు లీడ్ జనరేషన్‌లో ఐదు రెట్లు పెరుగుదల మరియు మార్పిడి రేట్లను రెట్టింపు చేసినట్లు నివేదించారు.

వ్యూహాత్మకంగా, సంస్థలు వృద్ధిని కొనసాగించడానికి బ్రాండ్ భేదం, ఎఐ -ఆధారిత సముపార్జన, డేటా-ఆధారిత సిఫార్సు వ్యవస్థలు మరియు వ్యక్తిగతీకరించిన డిజిటల్ నిశ్చితార్థం వైపు మొగ్గు చూపాలి. భారతదేశం యొక్క డైనమిక్ మరియు యువ పెట్టుబడిదారుల స్థావరం ఆధునిక, ప్రతిస్పందనాత్మక ఆర్థిక సేవలను కోరుతుంది. ఆసియా-పసిఫిక్ 2029 నాటికి ప్రపంచ ఆర్థిక సంపద వృద్ధికి నాయకత్వం వహిస్తుందని అంచనా వేయబడినందున, ఈ పరివర్తనలో కేంద్ర ఇంజిన్‌గా భారతదేశం యొక్క పాత్ర సలహాదారులు, సంస్థలు మరియు ఫిన్‌టెక్ పర్యావరణ వ్యవస్థకు అపూర్వమైన అవకాశాలను అందిస్తుంది.

## వైజాగ్‌లో ₹1,580 కోట్ల పెట్టుబడితో కాగ్నిజెంట్ విస్తరణ



కాగ్నిజెంట్ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో ₹1,583 కోట్ల పెట్టుబడితో ఒక ప్రధాన విస్తరణను ప్రకటించింది, దీని ద్వారా ఐటీ హిల్స్‌లోని కాపులుప్పాడలో 22 ఎకరాల అత్యాధునిక క్యాంపస్‌ను అభివృద్ధి చేయవచ్చు. ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ ఆమోదించిన ఈ ప్రాజెక్ట్ 8,000 కంటే ఎక్కువ ఉద్యోగాలను సృష్టిస్తుందని మరియు ఈ ప్రాంతం యొక్క డిజిటల్ మరియు ఏఐపర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు.

2026 ప్రారంభంలో 800 మంది ఉద్యోగులకు వసతి కల్పించే తాత్కాలిక సౌకర్యం నుండి కార్యకలాపాలు ప్రారంభమవుతాయి, 2029 నాటికి పూర్తి క్యాంపస్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ చర్య ఆంధ్రప్రదేశ్‌ను ప్రధాన ఐటీ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో సరిపోతుంది మరియు భారతదేశంలోని టైర్-2 టెక్ నగరాల పట్ల కాగ్నిజెంట్ నిబద్ధతను పెంచుతుంది.

ఈ కొత్త వైజాగ్ క్యాంపస్ భారతదేశంలో కాగ్నిజెంట్ పెరుగుతున్న పాదముద్రకు తోడ్పడుతుంది, ఇందులో ఇప్పటికే భువనేశ్వర్, ఇండోర్, జిఐఎఫ్టి సిటీ మరియు మరిన్నింటిలో కేంద్రాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా 70% కంటే ఎక్కువ మంది ఉద్యోగులు భారతదేశంలో ఉండటంతో, కాగ్నిజెంట్ భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న డిజిటల్ వర్క్‌ఫోర్స్‌ను నిర్మించడంలో పెట్టుబడులు పెట్టడం కొనసాగిస్తోంది.

## స్టార్ హెల్త్-మెడి అసిస్ట్ ఏఐ భాగస్వామ్యం


STAR Personal & Caring Health Insurance

స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్, క్లెయిమ్స్ ప్రక్రియను ఆధునీకరించేందుకు మెడి అసిస్ట్‌తో కలిసి మేట్రిక్స్ అనే ఏఐ ఆధారిత ప్లాట్‌ఫాం ప్రవేశపెట్టింది. ఈ భాగస్వామ్యం క్లెయిమ్స్ సెటిల్మెంట్లను వేగవంతం చేయడమే కాక, మోసాలను గుర్తించేందుకు, దుర్వినియోగాన్ని తగ్గించేందుకు కూడా కీలకంగా పని చేస్తుంది. టెక్నాలజీ ఆధారంగా వినియోగదారులకు మెరుగైన సేవలందించాలనే లక్ష్యంతో ఈ భాగస్వామ్యం సాగుతోంది.

ఈ ప్లాట్‌ఫాం ద్వారా మానవ ప్రమేయం తగ్గించబడటం వల్ల క్లెయిమ్స్ ప్రక్రియ మరింత ప్రామాణికంగా, కచ్చితంగా, సమర్థవంతంగా మారనుంది. కో-వర్కింగ్ మోడల్, ఏఐ కో-పైలట్ మద్దతుతో నెట్‌వర్క్ వ్యాప్తంగా పనిచేసే టీమ్‌లు వేగంగా, సమగ్ర సమాచారం ఆధారంగా నిర్ణయాలు తీసుకోగలుగుతాయి. అంతేకాక, ట్రాన్స్‌పరెన్సీ, స్పీడ్, మరియు క్లెయిమ్ ఇంటిగ్రిటీని మెరుగుపరచడం కూడా ఈ ఒప్పందం లక్ష్యం.

చాట్‌బాట్లు, వర్చువల్ అసిస్టెంట్లు, మొబైల్ యాప్‌లు వంటి డిజిటల్ ఛానెళ్లతో వినియోగదారులతో బలమైన బంధాన్ని ఏర్పరచుకోవడంలో ఇది దోహదపడుతుంది. అంతేకాకుండా, ఈ ఏఐ ఆధారిత వ్యవస్థ నేషనల్ హెల్త్ క్లెయిమ్స్ ఎక్స్ఛేంజ్ (NHCX) తో డేటా ఎక్స్ఛేంజ్‌ను సులభతరం చేస్తూ, డిజిటల్ ఆరోగ్య బీమా రంగంలో ఓ కీలక ముందడుగుగా నిలుస్తుంది.

## మెడ్‌ట్రానిక్ మైక్రా ఏవీ2, వీఆర్2లను ప్రారంభించింది




భారతదేశంలో మెడ్‌ట్రానిక్ మైక్రా ఏవీ2, వీఆర్2లను ప్రారంభించింది మెడ్‌ట్రానిక్ భారతదేశంలో తదుపరి తరం మైక్రా ఏవీ2 మరియు మైక్రా వీఆర్2 లీడ్‌లెస్ పేస్‌మేకర్‌లను విడుదల చేసింది, ఇది గుండె సంరక్షణలో ఒక ప్రధాన పురోగతిని సూచిస్తుంది. ఇవి ప్రపంచంలోనే అతి చిన్న పేస్‌మేకర్‌లు మరియు లీడ్‌లు లేదా ఛాతీ కోతలు అవసరం లేదు, సాంప్రదాయ పేస్‌మేకర్‌లతో సాధారణంగా సంబంధం ఉన్న ఇన్ఫెక్షన్లు మరియు ఇతర సమస్యల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.

కొత్త పరికరాలు 16.7 సంవత్సరాల వరకు ఎక్కువ బ్యాటరీ జీవితకాలం కోసం రూపొందించబడ్డాయి మరియు రోగుల కార్యాచరణ స్థాయిలకు అనుగుణంగా ఉండే స్మార్ట్ టెక్నాలజీతో మెరుగుపరచబడ్డాయి. 80% కంటే ఎక్కువ మంది రోగులకు జీవితాంతం ఒకే పరికరం అవసరం కావచ్చు మరియు స్మార్ట్‌ఫోన్-అనుకూల రిమోట్ పర్యవేక్షణ ఫాలో-అప్ కేర్ మరియు చెకప్‌ల కోసం మరింత సౌలభ్యాన్ని జోడిస్తుంది.

మెడ్‌ట్రానిక్ ఇండియా ప్రకారం, భారతదేశంలో పెరుగుతున్న హృదయ సంబంధ వ్యాధుల భారాన్ని పరిష్కరించడానికి ఈ పరికరాలు కనిష్టంగా ఇన్వాసివ్, తెలివైన పరిష్కారాలను అందించడంలో కీలకమైన దశను సూచిస్తాయి. క్లినికల్ డేటా ప్రకారం, మైక్రా పేస్‌మేకర్లు సమస్యలను 53% వరకు తగ్గిస్తాయి, ఇది ఆరోగ్య సంరక్షణ రంగంలో స్కేలబుల్, రోగి-స్నేహపూర్వక ఆవిష్కరణకు మెడ్‌ట్రానిక్ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.

## మారుతి సుజుకి సర్వీసెస్ నెలకు 24.5 లక్షల వాహనాలు



మారుతి సుజుకి ఇండియా మే 2025లో 24.5 లక్షలకు పైగా వాహనాలకు సర్వీసింగ్ చేయడం ద్వారా చారిత్రాత్మక మైలురాయిని సాధించింది, ఇది కంపెనీ చరిత్రలో అత్యధిక నెలవారీ సర్వీస్ పరిమాణాన్ని సూచిస్తుంది. భారతదేశం అంతటా దాని 5,400ం సర్వీస్ టచ్‌పాయింట్‌ల స్థాయి మరియు సామర్థ్యాన్ని ప్రతిబింబించే ఉచిత మరియు చెల్లింపు సేవలు, నిర్వహణ మరమ్మతులు ఇందులో ఉన్నాయి. కస్టమర్ సంతృప్తి మరియు వాహన ఆరోగ్యంపై కంపెనీ దృష్టి సారించడం వల్ల మెట్రోల నుండి గ్రామీణ ప్రాంతాల వరకు - మరియు మొబైల్ వర్క్‌షాప్‌లు మరియు అత్యవసర క్విక్ రెస్పాన్స్ టీమ్‌ల వంటి వినూత్న సేవా ఫార్మాట్‌లను ప్రవేశపెట్టారు. ఈ చొరవలు ప్రాప్యతను నిర్ధారించడమే కాకుండా దీర్ఘకాలిక కస్టమర్ విశ్వాసం మరియు నిలుపుదలని కూడా పెంచుతాయి. భవిష్యత్తులో, మారుతి సుజుకి 2030-31 ఆర్థిక సంవత్సరం నాటికి 8,000 సర్వీస్ టచ్‌పాయింట్‌లకు విస్తరించాలని యోచిస్తోంది, 1,000ం నగరాల్లో 1,500 ఇవి-ఎనేబుల్డ్ వర్క్‌షాప్‌లతో. ఏఐ-ఆధారిత సాధనాలు మరియు నిరంతర సిబ్బంది శిక్షణతో, బ్రాండ్ సాంప్రదాయ మరియు ఎలక్ట్రిక్ వాహన వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి సిద్ధమవుతోంది, అమ్మకాల తర్వాత సేవలో దాని నాయకత్వాన్ని బలోపేతం చేస్తుంది.

## ఎంజి మోటార్ ధరలు 1.5% పెంపు

భారతదేశం, 2025: జెఎస్‌డబ్ల్యు ఎంజిమోటార్ ఇండియా ఈరోజు తన ఉత్పత్తి సమర్పణలలో చాలా వరకు 1.5% వరకు స్వల్ప ధరల పెంపును ప్రకటించింది. ధరల పెరుగుదల జూలై 1, 2025 నుండి అమలులోకి వస్తుంది మరియు మోడల్ మరియు వేరియంట్ ప్రకారం మారుతుంది. పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులు మరియు ఇతర స్థూల ఆర్థిక కారకాల ప్రభావాన్ని తగ్గించడానికి ఈ సవరణ జరుగుతోంది.

జెఎస్‌డబ్ల్యు ఎంజిమోటార్ ఇండియా గురించి

100 కంటే ఎక్కువ దేశాలలో ఉనికిని కలిగి ఉన్న గ్లోబల్ ఫార్చ్యూన్ 500 కంపెనీ అయిన ఎస్‌ఏఐసీ మోటార్ మరియు జెఎస్‌డబ్ల్యు గ్రూప్ (బి2బి మరియు బి2సిరంగాలలో ఆసక్తి ఉన్న భారతదేశంలోని ప్రముఖ సమ్మేళనం) 2023లో జెఎస్‌డబ్ల్యు ఎంజిమోటార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేశాయి. ఈ జాయింట్ వెంచర్ ఒక వినూత్నమైన మరియు స్థిరమైన ఆటోమోటివ్ పర్యావరణ వ్యవస్థను నిర్మించడం లక్ష్యంగా పెట్టుకుంది, అదే సమయంలో కార్ కొనుగోలుదారులకు ఆకర్షణీయమైన విలువ ప్రతిపాదనలతో అధునాతన సాంకేతికతలు మరియు భవిష్యత్ ఉత్పత్తులకు మెరుగైన ప్రాప్యతను అందించడానికి విభిన్న రకాల వాహనాల పోర్ట్‌ఫోలియోను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించింది. జెఎస్‌డబ్ల్యు ఎంజిమోటార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్. లిమిటెడ్ ప్రపంచ స్థాయి సాంకేతికతను పరిచయం చేయడానికి, తయారీ రంగాన్ని బలోపేతం చేయడానికి, దాని వ్యాపార కార్యకలాపాలలో అత్యుత్తమ ఆవిష్కరణలను అందించడానికి మరియు విస్తృతమైన స్థానికీకరణ ద్వారా గణనీయమైన ఉపాధి అవకాశాలను సృష్టించడానికి కట్టుబడి ఉంది.

## ఎయు బ్యాంక్ ప్రవాసులకు ఉచిత ఎయిర్‌పోర్ట్ రవాణా



ముంబై, జూన్ 25, 2025: భారతదేశపు అతిపెద్ద స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ అయిన ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఎయు), భారతదేశంలో ₹2,000 విలువైన ఉచిత క్యాబ్ బుకింగ్ సేవలను అందించడానికి, భారతదేశంలో ప్రముఖ ట్రావెల్ ప్లాట్‌ఫామ్ అయిన మేక్ మై ట్రిప్ తో జీవనశైలి ఆధారిత అనుబంధాన్ని ఈరోజు ప్రకటించింది,భారతదేశంలోకి ప్రవేశించే ప్రయాణికులకు సౌకర్యాలలో ఉన్న ముఖ్యమైన అంతరాన్ని పూడ్చడం ద్వారా, బ్యాంక్ తన ప్రపంచవ్యాప్త వినియోగదారులను భారతదేశంలో అడుగుపెట్టిన వెంటనే లేదా వారి బస సమయంలో, సున్నితమైన మరియు మరింత అనుసంధానించబడిన ప్రయాణాలతో స్వాగతించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సేవను బ్యాంక్ ప్రీమియం బ్యాంకింగ్ ప్రోగ్రామ్‌లైన ఎయు ఐవీ, ఎయు ఎటర్నిటీ మరియు ఎయు రాయల్ యొక్క ఎన్నారై కస్టమర్లకు విస్తరించనున్నారు.ప్రస్తుతం, ఎయు సేవింగ్స్ ఖాతాపై సంవత్సరానికి 6.75% వరకు ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు, ఎయు ఎఫ్.సి.ఎన్.ఆర్. (బి) డిపాజిట్ రేట్లు సంవత్సరానికి 5.75% వరకు, జీరో క్రాస్-కరెన్సీ ఛార్జీలు మరియు అంకితమైన రిలేషన్షిప్ మేనేజర్లతో సహా ఎన్.ఆర్.ఇ. మరియు ఎన్.ఆర్.ఓ. బ్యాంకింగ్ సేవల సమగ్ర సూట్‌ను అందిస్తుంది.

ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు డిప్యూటీ సిఇఓ, శ్రీ ఉత్తమ్ టిబ్రేవాల్ మాట్లాడుతూ, "నేటి ఎన్నారై కస్టమర్లు కేవలం ఆర్థిక రాబడి కంటే ఎక్కువ ఆశిస్తున్నారు, వారు సౌలభ్యం, సంరక్షణ మరియు కనెక్షన్‌కు విలువ ఇస్తారు. ఎయులో, మేము అధిక వడ్డీ రేట్లు, సున్నా క్రాస్-కరెన్సీ ఛార్జీలు మరియు వ్యక్తిగతీకరించిన డిజిటల్ మద్దతుతో ఎన్నారైలకు సమగ్ర బ్యాంకింగ్ అనుభవాన్ని అందిస్తున్నాము. మేక్ మై ట్రిప్ తో మా భాగస్వామ్యం ఈ నీతిని ప్రతిబింబిస్తుంది, మా కస్టమర్‌లు వారు ఆ ప్రదేశంలో అడుగిడిన క్షణంలోనే వారి ఇంట్లోనే ఉన్నట్లు అనిపిస్తుంది. ఇది చిన్నపాటి చర్య, గొప్ప భావనను తెలిపే సూచిక: వారి ప్రయాణంలోని ప్రతి దశకు మేము ఇక్కడ ఉన్నాము" అని అన్నారు.

## వివో టి 4 లైట్ 5జి: పవర్ మీట్స్ స్టైల్




వివో యువ భారతదేశానికి అనుకూలంగా రూపొందించిన దాని అత్యంత సరసమైన 5జి స్మార్ట్‌ఫోన్ టి 4 లైట్ 5జి ని విడుదల చేసింది. ₹9,999 ధరకు, ఇది 5 సంవత్సరాల ఆరోగ్యం, 50 ఎంపీ సోనీ ఏఐ కెమెరా, మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ప్రాసెసర్ మరియు ఐపీ 64 డస్ట్-వాటర్ రెసిస్టెన్స్‌తో కూడిన భారీ 6000 ఎంఎహెచ్ బ్యాటరీని కలిగి ఉంది. ఇది స్మార్ట్ ఏఐ కెమెరా టూల్స్, టైటానియం గోల్డ్ మరియు ప్రిజం బ్లూలో ప్రీమియం డిజైన్ మరియు ఫన్‌టచ్ ఓఎస్ 15తో దీర్ఘకాలిక సాఫ్ట్‌వేర్ మద్దతును అందిస్తుంది. జూలై 2 నుండి ఫ్లిప్‌కార్ట్ మరియు రిటైల్ అవుట్‌లెట్‌లలో అందుబాటులో ఉంటుంది, ఇది పనితీరు, మన్నిక మరియు ఆధునిక శైలి కోసం నిర్మించబడింది.

వివో టి 4 లైట్ 5జి విద్యార్థులు మరియు యువ నిపుణుల ఆధునిక, వేగవంతమైన జీవనశైలి కోసం రూపొందించబడిన శక్తివంతమైన లక్షణాలతో దాని విభాగంలో ప్రత్యేకంగా నిలుస్తుంది. 8 జిబి ర్యామ్ మరియు 256 ర్యామ్ నిల్వతో, ఇది సున్నితమైన మల్టీ టాస్కింగ్ మరియు తగినంత స్థలాన్ని నిర్ధారిస్తుంది. దీని 1000-నిట్స్ ప్రకాశవంతమైన డిస్‌ప్లే, టూవ్-సర్టిఫైడ్ తక్కువ నీలి కాంతి రక్షణ మరియు మిలిటరీ-గ్రేడ్ సర్టిఫికేషన్‌తో మన్నికైన నిర్మాణం దీనిని రోజంతా ఉపయోగించడానికి అనువైనవిగా చేస్తాయి. 2 సంవత్సరాల ఓఎస్ నవీకరణలు మరియు 3 సంవత్సరాల భద్రతా ప్యాచ్‌ల మద్దతుతో, టి 4 లైట్ 5జి దీర్ఘకాలిక విశ్వసనీయత, మిళిత పనితీరు, శైలి మరియు విలువను ఒకే కాంపాక్ట్ పరికరంలో హామీ ఇస్తుంది.

## ఈస్ట్ మ్యాన్ ఆంధ్రాలో సోలార్ విస్తరణ ప్రారంభం

Eastman

ఆంధ్రప్రదేశ్, 20 జూన్ 2025: ఈస్ట్ మ్యాన్ ఆటో మరియు పవర్ లిమిటెడ్ అనేది ఒక సోలార్ ఎనర్జీ ఉత్పత్తులకి సంబంధించిన తయారీ సంస్థ. అది దాని పాదముద్ర ని ఆంధ్రప్రదేశ్ వరకు శక్తివంతమైన లైన్ అప్ మరియు అత్యధిక పనితీరు తో సోలార్ ఉత్పత్తులను అందిస్తుంది. మాన్నికైన మరియు నిలకడైన శక్తి కోసం పెరుగుతున్న డిమాండ్ కి సమాధానం గా ఈస్ట్ మ్యాన్ ఇప్పుడు గ్రిడ్ టై ఇన్వెర్టర్స్, హైబ్రిడ్ ఇన్వెర్టర్ లు, ఆఫ్ గ్రిడ్ ఇన్వెర్టర్ లు, లీడ్ యాసిడ్ మరియు లిథియం బ్యాటరీలు, సోలార్ ప్యానల్స్ ని అందిస్తుంది. వాటన్నిటినీ గృహ అవసరాలకు, కమర్షియల్ మరియు పరిశ్రమలో వాడుక కోసం తయారు చేసారు. ఈస్ట్మ్యాన్ యొక్క ఇన్వెర్టర్ రేంజ్ అనేది రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ని ఎలాంటి అంతరాయం లేకుండా చెయ్యడానికి తయారు చేసారు. అవి వినియోగదారులకు కావాల్సిన సోలార్ ఎనర్జీ ని గ్రిడ్ కి తిరిగి వెనక్కి పంపించడానికి సహాయపడతాయి. .విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, తిరుపతి, కర్నూల్ మరియు గుంటూర్ లాంటి ముఖ్యమైన మార్కెట్ లలో ఇది బాగా విస్తరిస్తూ దాని ఉనికిని చాటుకుంటుంది. ఈస్ట్ మ్యాన్ అన్ని సోలార్ ఎనర్జీ ఉత్పత్తులను తెలివైన డీలర్ నెట్వర్క్ ద్వారా చూడవచ్చు. ఈ ఒక్క పరిష్కారం మన అన్ని సోలార్ ఎనర్జీ అవసరాలను నివృత్తి చేస్తుంది. దానితో పాటు టెక్నికల్ మద్దతు ని మరియు అమ్మకం తరువాత మంచి సేవలను అందిస్తూ సిటీ మరియు పల్లెలకు మాన్నికైన సేవలను అందిస్తుంది.



## మూడు నెలల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించండి : హైకోర్టు

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: రాష్ట్రంలో మూడు నెలల్లోగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అదేవిధంగా ఎన్నికల సంఘానికి ఎన్నికల నిర్వహణకు కావాల్సిన అన్ని రకాల సహకారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ మేరకు జస్టిస్ టీ మాధవీ దేవి తీర్పును వెలువరించారు. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణలో తీవ్ర జాప్యం జరుగుతోందని, ఇప్పటికైనా నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో పలువురు రిట్ పిటిషన్‌లు దాఖలు చేశారు. ఆ పిటిషన్‌లపై గత సోమవారం విచారణ జరిపిన హైకోర్టు తీర్పును బుధవారానికి రిజర్వ్ చేసింది. బుధవారం తీర్పు వెలువరిస్తూ మూడు నెలల్లోగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. సోమవారం విచారణ సందర్భంగా హైకోర్టు.. రాష్ట్ర ఎన్నికల సంఘం ఉదాసీన వైఖరిపై సీరియస్‌గా స్పందించింది. పంచాయతీల గడువు 2024 జనవరి 31 నాటికే ముగిసినా ఇప్పటివరకు ఎందుకు ఎన్నికలు నిర్వహించడంలేదని ప్రశ్నించింది. కాగా, పంచాయతీ ఎన్నికల నిర్వహణలో జాప్యం రాజ్యాంగంలోని ఆర్టికల్ 243ఈ, ఆర్టికల్ 243కే లకు విరుద్ధమని పిటిషనర్‌లు తమ పిటిషన్‌లలో పేర్కొన్నారు. అయితే రాష్ట్రంలో కులగణన సర్వే జరుగుతున్నందున ఎన్నికల నిర్వహణకు తమకు మరికొంత సమయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోర్టును కోరింది. అదేవిధంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఎన్నికల నిర్వహణకు తమకు అదనంగా మరో 60 రోజుల సమయం ఇవ్వాలని కోర్టుకు విన్నవించింది. అయితే పంచాయతీ ఎన్నికల గడువు ముగిసిన ఆరు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నా నిర్వహించకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని జస్టిస్ మాధవీ దేవి నిలదేశారు

# విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలి

- జిల్లాల్లోని ఐఏఎస్ అధికారులు వారానికి రెండు పాఠశాలలను సందర్శించాలి
- పాఠశాలల్లో అవసరమైన మేర నూతన గదులు నిర్మించాలి
- పాఠశాలల్లో సోలార్ కిచెన్లు ఏర్పాటు చేయాలి
- పదో తరగతి ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరూ ఇంటర్‌మీడియట్‌లో చేరేలా చూడాలి
- విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. విద్యా శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 48 వేల మంది చేరారని అధికారులు సీఎంకు వివరించారు. పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీకి సంబంధించి గ్యాస్, కట్టెల పొయ్యిల బాధల నుంచి మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు విముక్తి కల్పించాలని... సోలార్ కిచెన్లు ఏర్పాటుపై తక్షణమే దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు తెలియజేశారు. పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్మీడియట్లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్మీడియట్లో చేరేలా చూడాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ అనంతరం జీవనోపాధికి అవసరమైన స్కిల్డ్ కోర్సుల్లో శిక్షణ పొందవచ్చని.. తద్వారా వారి జీవితానికి ధోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ ఏ.శ్రీదేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం.హరిత తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్‌ను వ్యతిరేకిద్దాం

- మాదక ద్రవ్యాలపై కఠినంగా వ్యవహరిస్తాం
- ఎవరు తీసుకున్నా..చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
- మొదటి థ్రిల్‌గా అనిపిస్తుంది
- కాని అలవాటుగా మారితే జీవితాలు చెడిపోతాయి
- జలవిహార్‌లో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోస్టర్‌లను ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొన్నం, అడ్లూరి



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః శాంతి భద్రతల అదుపులో ఏ అంశాలనైన పక్కన పెట్టవచ్చు కాని మాదకద్రవ్యాల కేసు వస్తే రెండో ఆలోచన లేకుండా కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ ప్రపంచంలో పరిస్థితులు ఉన్నాయి క్షేత్రస్థాయిలో ..చెడుకు తొందరగా అలవాటు పడుతున్నారని, తప్పుడుకు తొందరగా, మంచికి చాలా ఆలస్యంగా ఎట్రాక్ట్ అవుతున్నారని అన్నారు. డ్రగ్స్ ఎవరు తీసుకోము, ఎవరు తీసుకున్న వారి వివరాలను పోలీస్ శాఖకు తెలియజేస్తామన్న ప్రతిజ్ఞను తీసుకోవాల్సిన అవసరం ఉంది అని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. బుధవారం జలవిహార్‌లో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోస్టర్ లను ఆవిష్కరించిన మంత్రులు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ భవిష్యత్తులో లో మన సమాజాన్ని కాపాడటానికి సంకల్పం తీసుకోవడమే ఈ కార్యక్రమం అన్నారు. మొదటి థ్రిల్ గా అనిపిస్తుంది కాని అలవాటుగా మారితే జీవితాలు చెడిపోతాయి. ప్రస్తుతం శత్రువులు యువతపై దాడులు చేయాల్సిన అవసరం లేదు, చెడు వ్యసనాలు అలవాటు చేస్తే చాలు భవిష్యత్తు మొత్తం అంధకారంలోకి మారుతుంది. పిల్లల భవిష్యత్తుపై ఆటలు ఆడే వారి పట్ల సమాజం కఠినంగా వ్యవహరించి, బహిష్కరించాల్సిన అవసరం ఉంది అని మంత్రి పొన్నం తెలియజేశారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ,జీహెచ్ ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, కార్పోరేషన్ ఛైర్మన్ లు మెట్టు సాయికుమార్ ,వీరయ్య, జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ,సందీప్ శాండల్య తెలంగాణ యాంటి నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ జనరల్ ,అనితా రామచంద్రన్ ఐఏఎస్, శైలజ ఐఏఎస్, హైదరాబాద్ సిపి సివి ఆనంద్,రాచకొండ సిపి సుధీర్ బాబు, హీరో నిఖిల్ తదితరులు పాల్గొన్నారు. బీసీ కుల వృా ఎత్తుల వస్తు ప్రదర్శనశాలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం మల్లు, మంత్రి పొన్నం హాజరైన మంత్రులు వాకిటి, అడ్లూరి బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పెద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రౌండ్ బీసీ కుల వృాఎత్తుల వస్తూ ప్రదర్శనశాల ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్. కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ గద్వాల విజయ లక్ష్మీ,ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్ , బలమురి వెంకట్ ,అమీర్ అలీఖాన్,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, బీసీ కమిషన్ సభ్యులు ,కార్పొరేషన్ ఛైర్మన్ లు నూతి శ్రీకాంత్ గౌడ్,శివ సేన రెడ్డి ,నాగుల సత్యనారాయణ, మెట్టు సాయి కుమార్,వీరయ్య , జ్ఞానేశ్వర్ , బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, కమిషనర్ బాల మాయాదేవి,హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన. కుల వృాఎత్తుల వస్తూ ప్రదర్శనశాల లో 30 స్టాల్ ల ఏర్పాటు.కుమ్మరి కుండ తయారు చేసిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క. పూసల కుల వృాఎత్తి వస్తువులు ఉన్న బుట్ట తలపై ఎత్తుకున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్. చేతి వృాఎత్తులు వాటి ఉపయోగాలు మట్టి కుండలు, కప్స్, బాటిల్స్, మేధర బుట్టలు , చేనేత వస్త్రాలు, పూసల వస్తువులు,రాగి పాత్రలు, ఐరన్ గొడ్డళ్లు ,కత్తులు, తదితర స్టాల్ లను పరిశీలించి వాటి గురించి అడిగి తెలుసుకున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రులు.

**కుల వృాఎత్తులకు ప్రభుత్వ సహకారంః మంత్రి పొన్నం**

ప్రతి ఆషాఢ మాసంలో బోనాల సందర్భంగా ఉత్సవాలు జరువుకునే సమయంలో అన్ని కుల వృాఎత్తుల సహకారం ఉంటుంది అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బోనం నుండి మొదలు ప్రతి వస్తువు కుల వృాఎత్తుల పై ఆధారపడి ఉంటుంది. కుల వృాఎత్తులను ప్రోత్సహించడం ద్వారా ఆ వృాఎత్తుల అంతరించిపోకుండా వారికి ఆర్థికంగా అండగా ఉండే విధంగా ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి బలహీన వర్గాలను కాపాడాలి వారికి అండగా ఈ ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. బట్టి విక్రమార్క ఆలోచన,బలహీన వర్గాల మంత్రులు వాకిటి శ్రీహరి,కొండా సురేఖ ల ప్రోత్సాహం మేరకు చేతి వృాఎత్తుల మేళా ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ నగరంలో బోనాల సందర్భంగా మట్టి కుండల తో పాటు బోనం జరిగే సందర్భంలో వాడే అన్ని వస్తువులు ఉప ముఖ్యమంత్రి చేత ప్రారంభం చేయబడ్డాయి. హైదరాబాద్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న మీరు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక వస్తువులు వాడిన అవి ఆరోగ్యానికి మంచివి కావు. పండగల సందర్భాల్లో ప్రకృాఎతి రీత్యాతరయరు చేయబడ్డ కుల వృాఎత్తుల వస్తువుల వాడడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఒకటి ఆరోగ్యం,రెండు కుల వృాఎత్తుల ప్రోత్సాహం జరుగుతుంది. కుల వృాఎత్తుల వస్తువులను ప్రోత్సహించి కుల వృాఎత్తులను కాపాడాలి.




# రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స

- ఈ పథకాన్ని తీసుకొచ్చిన కేంద్ర మంత్రికి ధన్యవాదాలు
- ప్రమాద సమాచారంపై పోలీసులు వెంటనే స్పందించాలి
- రోడ్డు ప్రమాద బాధితులకు క్యాష్ లెస్ ట్రీట్‌మెంట్ పథకంపై ప్రతి పోలీస్ స్టేషన్‌లో అవగాహన కల్పించాలి
- రవాణా శాఖ,పోలీస్, హెల్త్ అండ్ మెడికల్, ఇన్సూరెన్సన్, ఎన్ఐసీలు
- నగదు రహిత చికిత్స పథకం అమలుపై సన్నాహక సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చిన కేంద్రం మంత్రి నితిన్ గడ్కరీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. మోటారు వాహనాల చట్టం, 1988లోని సెక్షన్ 162 ప్రకారం భారత ప్రభుత్వం రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకం, 2025ను ప్రారంభించింది. ఈ పథకం తెలంగాణ లో అమలు పై రవాణా, పోలీస్, హెల్త్, ఇన్సూరెన్స్, ఎన్ఐసీ, విభాగాల అధికారులతో సచివాలయంలోని తన ఛాంబర్ లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల బాధితులకు, వారి బీమా స్థితితో సంబంధం లేకుండా, ప్రమాదం జరిగిన మొదటి 7 రోజుల్లోపు, ఒక్కో బాధితుడికి 1.5 లక్షల ఆర్థిక పరిమితి వరకు తక్షణ మరియు నగదు రహిత వైద్య చికిత్స అందించడం ఈ పథకం లక్ష్యం. ఈ పథకం వర్తించే వారు రోడ్డు ప్రమాద బాధితుడు ప్రమాదం జరిగిన 24 గంటల్లోపు ఆసుపత్రిలో చేరాల్సి ఉంటుంది. ఆయుష్మాన్ భారత్ పీఎం-జేఏవై కింద ఎంప్యానెల్డ్ ఆసుపత్రుల్లో ఉచిత చికిత్స అందించబడుతుంది. ఎన్‌హెచ్ఏ ద్వారా నియమించబడిన ఇతర సౌకర్యాలు కలిగి ఉంటాయి. ప్రమాద బాధితుడి వివరాలు సజావుగా డేటా మార్పిడి కోసం ఈ-డీఏఆర్ (ఎలక్ట్రానిక్ వివరణాత్మక ప్రమాద నివేదిక) టీఎమ్మెస్ (లావాదేవీ నిర్వహణ వ్యవస్థ) ద్వారా అమలు చేయబడుతుంది. ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడిని సమీపంలోని నియమించబడిన ఆసుపత్రికి తీసుకువెళ్ళవచ్చు. ఈ-డీఏఆర్ ఐడీ, టీఎమ్మెస్ రోగి రిజిస్ట్రేషన్ ఎంటర్ చేస్తారు. అత్యవసర చికిత్స వెంటనే ప్రారంభమవుతుంది. ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ఎవరైనా ప్రమాదం గురించి 112 హెల్ప్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. బాధితుడిని సమీపంలోని నియమించబడిన ఆసుపత్రికి తరలించడానికి 108 అంబులెన్స్ పంపించబడుతుంది. అక్కడి నుండి బాధితుడిని నాన్-డిజిగ్నేటెడ్ ఆసుపత్రికి తీసుకెళ్తే వెంటనే ప్రాథమిక చికిత్స అందించబడుతుంది. తరువాత సమీపంలోని ఎన్ప్యానెల్ ఆసుపత్రికి బదిలీ చేయబడుతుంది. మోటార్ వెహికిల్ ఆక్సిడెంట్ ఫండ్ నుండి ఈ క్లెయిమ్ అమౌంట్ సెటిల్ చేయబడుతుంది. బీమా చేయబడిన మరియు బీమా చేయని/హిట్ అండ్ రన్ వాహనాలకు ప్రత్యేక ఖాతాలు ద్వారా క్లెయిమ్ సెటిల్ చేయబడుతుంది. పోలీసులు రోడ్డు ప్రమాద సమాచారం వస్తే వెంటనే స్పందించాలి. ప్రమాద వివరాలను ఈ-డీఏఆర్ లో నమోదు చేయాలి. ఈ-డీఏఆర్ రోగి ఐడీని రూపొందించి షేర్ చేయాలి. 24 గంటల్లోపు ప్రమాద చట్టబద్ధతను ధృాఎవీకరించాలి ప్రమాద ధృాఎవీకరణ ఆధారంగా క్లెయిమ్ అర్హతను ఆమోదించాలి. ఆసుపత్రులు డబ్బులు చెల్లింపు తో సంబంధం లేకుండా తక్షణ చికిత్స అందించాలి. డిశ్చార్జ్ అయిన తర్వాత సంబంధిత రాష్ట్ర ఆరోగ్య సంస్థ కి క్లెయిమ్ ఫారమ్‌లను సమర్పించాలి. ట్రాకింగ్ మరియు మ్యాపింగ్ కోసం ఈ-డీఏఆర్ మరియు టీఎమ్మెస్ వ్యవస్థలతో సహకరించాలి. జిల్లా స్థాయిలో అమలును జిల్లా మేజిస్ట్రేట్/కలెక్టర్ పర్యవేక్షిస్తారు. పోలీసులు, ఆసుపత్రుల అత్యవసర సేవల మధ్య సమన్వయం చేసుకోవాలి. ఆసుపత్రులు సమర్పించిన క్లెయిమ్‌లను ప్రాసెస్ చేయాలి. రాష్ట్ర మరియు జిల్లా రోడ్డు భద్రతా కమిటీలు పథకం అమలు మరియు పనితీరును పర్యవేక్షించాలి. ఫిర్యాదులను జిల్లా స్థాయి ఫిర్యాదు అధికారికి దాఖలు చేయవచ్చు. రాష్ట్ర రోడ్డు భద్రతా మండలి వరకు ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదుల హెల్ప్‌లైన్: 14555 (ఎన్‌హెచ్ఏ) కి చేయవచ్చు.

# కుటీర పరిశ్రమలను ప్రోత్సహిస్తాం, ఆరోగ్య తెలంగాణను నిర్మిస్తాం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పెద్ద ఎత్తున ఉపాధి, ఆదాయాన్ని సృాఎష్టించే కుటీర పరిశ్రమలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం ట్యాంక్ బండ్ పై బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిసి చేతి వృాఎత్తి కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకానికి సంబంధించిన స్టాల్స్ ను ప్రారంభించిన అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. చేతివృాఎత్తులు, కళాకారుల ఉత్పత్తులు సమాజానికి పెద్ద ఎత్తున ఉపయోగపడతాయి అన్నారు. చేతి వృాఎత్తుల ఉత్పత్తులను ప్రోత్సహించి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈనెల 25 నుంచి 29 వరకు ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతుందని, హైదరాబాద్ నగరానికి చెందిన వారే కాకుండా ఇతర జిల్లాల నుంచి కుటీర పరిశ్రమలకు సంబంధించిన ఉత్పత్తుల ప్రదర్శన జరుగుతుందని ఈ ఎగ్జిబిషన్ ను రాష్ట్ర ప్రజలు ఉపయోగించుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. ఈ ప్రదర్శనను తిలకించి నచ్చిన వస్తువులు, పర్యావరణహితమైన ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఉత్పత్తులు కొనుగోలు చేసి చేతి వృాఎత్తుల వారికి చేయూతనివ్వాలని రాష్ట్ర ప్రజలకు డిప్యూటీ సీఎం సూచించారు.

బిసి కార్పొరేషన్ల పై ప్రత్యేక దృాఎష్టి సారించి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని తెలిపారు.

ఈ ప్రదర్శనలో కుమ్మరులు తయారుచేసిన మట్టి పాత్రలు మేదరి వారు తయారు చేసిన వెదురు వస్తువులు పూసల వారి సామగ్రి అదే విధంగా పోచంపల్లి, గద్వాల, నారాయణపేట మొదలైన చేనేత ఉత్పత్తులు గౌడ అన్నలతో ఏర్పాటుచేసిన నీరా ఉత్పత్తులు, వారు తయారు చేసిన వస్తువులను డిప్యూటీ సీఎం ఆసాంతం పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బెస్త సోదరులచే ఏర్పాటుచేసిన చేపల వంటకాలను మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి లతో కలిసి డిప్యూటీ సీఎం ఆరగించారు.



## తెలంగాణ రైజింగ్-2047




తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః తెలంగాణ రైజింగ్-2047పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇంగ్లాండ్ మాజీ ప్రధాన మంత్రి టోనీ బ్లెయిర్ ప్రశంసలు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ ద్వారా అభినందనలు తెలిపిన టోనీ బ్లెయిర్ ఇటీవల ఢిల్లీలో టోనీబ్లెయిర్తో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తెలంగాణ రైజింగ్ విజన్-2047 గురించి టోనీబ్లెయిర్కు వివరించిన రేవంత్ రెడ్డి. తెలంగాణ రైజింగ్ విజన్-2047లో నిర్దేశించుకున్న 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ, పెట్టుబడుల సాధన, రైతులు, మహిళా, యువ సాధికారిత, మౌలిక వసతుల కల్పన, ఐటీ, ఇతర రంగాల అభివృాఎద్ధి లక్ష్యాలను, చేరుకునే మార్గాలను వివరించిన సీఎం రేవంత్. తెలంగాణ రైజింగ్ విజన్ రూపకల్పన... అమలుకు సంబంధించి లెటర్ ఆఫ్ ఇంటెంట్ మార్చుకున్న . టోనీ బ్లెయిర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్ (టీబీఐజీసి), తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు. తెలంగాణ రైజింగ్ విజన్-2047లోని స్పష్టత... నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలియజేసిన టోనీబ్లెయిర్. తెలంగాణ రైజింగ్ విజన్-2047లో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ఇండియాలోని (టీబీఐజీసి) ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వానికి సహకరిస్తారని తెలియజేసిన టోనీ బ్లెయిర్. ఈ క్రమంలో సీఎంవోకు ఏవైనా సందేహాలు ఉంటే ఎటువంటి సంకోచాలు లేకుండా తమ టీబీఐజీసిభారత ప్రతినిధిని సంప్రదించాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించిన టోనీబ్లెయిర్. తెలంగాణ రైజింగ్ విజన్-2047 డాక్యుమెంట్ ఆవిష్కరణకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేసిన టోనీబ్లెయిర్.

## నిరుపయోగంగా కేంద్ర రంగ సంస్థలకు ఇచ్చిన భూములు



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు బిజీబిజీగా ఉన్నారు. బుధవారం కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమార స్వామితో మంత్రి సమావేశమయ్యారు. తెలంగాణలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు కేటాయించిన భూముల సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కుమారస్వామిని మంత్రి కోరారు. 1960లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పారిశ్రామికాభివృాఎద్ధి, ఉపాధి అవకాశాల కల్పన కోసం హైదరాబాద్ చుట్టుపక్కల విలువైన భూములను భారీ ఎత్తున రాయితీ ధరలకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు కేటాయించిందన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో అనేకం మూతపడ్డాయని.. కొన్ని ఉత్పత్తులను నిలిపివేశాయని.. ఆ భూములన్నీ ఇప్పుడు నిరుపయోగంగా ఉన్నాయంటూ కేంద్రమంత్రి దృాఎష్టికి తీసుకెళ్లారు. కొన్ని కేంద్ర రంగ సంస్థలు తమ భూములను వాణిజ్య పరంగా వినియోగానికి మార్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. కేంద్ర రంగ సంస్థలకు ఇచ్చిన భూముల విషయంలో ఉపయోగంలో లేకుండా ఉండటం, పెట్టుబడులు ఉపసంహరించుకుంటూ ఎటువంటి ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేకపోవడం వల్ల రాష్ట్ర అభివృాఎద్ధికి ఆటంకంగా మారిందని తెలిపారు. సరైన పరిహారం లేకుండానే భూములను ప్రైవేట్ కంపెనీలకు బదిలీ చేయడం వల్ల రాష్ట్రానికి నష్టమే తప్ప ప్రయోజనం లేదని చెప్పారు. ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం ప్రత్యేక దృాఎష్టి పెట్టాలని కోరారు. భూముల విషయంలో రాష్ట్రాలకు మేలు కలిగేలా మార్గదర్శకాలు రూపొందించాలని కేంద్రమంత్రి కుమారస్వామికి మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ లాసెట్ ఫలితాలు విడుదల



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః తెలంగాణలో ఎల్ఎల్బీ, ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్, పీజీఎల్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను రాష్ట్రఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి బుధవారం మధ్యాహ్నం విడుదల చేశారు. జూన్ 6న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లాసెట్, పీజీ ఎల్‌సెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది లాసెట్‌కు మొత్తంగా 57,715 మంది దరఖాస్తు చేసుకోగా.. 45,609 మంది హాజరయ్యారు. మూడేళ్ల ఎల్ఎల్బీకి 32,118 మంది, ఐదేళ్ల ఎల్ఎల్బీ, ఎల్ఎల్ఎంకు 13,491 మంది చొప్పున అభ్యర్థులు ఈ పరీక్ష రాశారు. ఇటీవల కీ విడుదల చేసిన అధికారులు తాజాగా ఫలితాలను అందుబాటులోకి తీసుకొచ్చారు.

## జర్నలిస్ట్‌పై దాడిని ఖండించిన మంత్రి సీతక్క




తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః ములుగు జిల్లా తాడ్వాయి మండల విలేకరి శ్రీకాంత్ రెడ్డిపై జరిగిన దాడిని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృాఎద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వా మ్యంలో ఇలాంటి దాడులకు స్థానం లేదని ఆమె స్పష్టం చేశారు. ఘటన గురించి సమాచారం అందిన వెంటనే జిల్లా పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడిన మంత్రి, పూర్తి స్థాయిలో విచారణ జరిపి దాడికి గల కారణాలను గుర్తించి బాధ్యులను శిక్షించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతని, విలేకరుల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. బాధిత విలేకరికి అన్ని విధాలుగా సహాయం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని మంత్రి సీతక్క ఆదేశించారు.

## పాత రోజులే బాగున్నాయి



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః ప్రస్తుత రోజుల్లో సమాజంలో జరుగుతున్న దారుణాల పట్ల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి హనుమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. హనుమంత రావు మాట్లాడుతూ.. సమాజంలో భర్తలను భార్య.. తల్లినీ.. బిడ్డ చంపడం చూస్తుంటే బాధ ఐతుందన్నారు. ఒకప్పుడు ఫ్యాక్షన్ మర్డర్స్ జరిగేవి. ఇప్పుడు లవ్ మర్డర్స్ జరుగుతున్నాయని తెలిపారు. అబ్బాయి, కానీ అమ్మాయి కానీ మీకు నచ్చకపోతే పెళ్లి చేసుకోకండి.. మీకు నచ్చిన వారినే చేసుకోండని సూచించారు. సమాజం ఎక్కడికి పోతుంది..? యమధర్మ రాజుతో కూడా భర్త కోసం కొట్లాడిన భార్యలను చూశానని అన్నారు. కానీ ఇప్పుడు జరుగుతున్న హత్యలు చూస్తుంటే మానవ సంబంధాలకు ఏమైతుంది అని అనిపిస్తుందన్నారు. పాత రోజులే బాగున్నె అనిపిస్తుంది. సోషల్ మీడియాలో ఇలాంటి ఘటనలు ఎక్కువ ప్రచారం చేస్తున్నారు. దీన్ని హీరోయిజం అనుకుంటున్నారని వాపోయారు. సాఫ్ట్‌వేర్లు కో లివింగ్ పేరిట అడ్డదార్లు తొక్కుతున్నారు. మంత్రి శ్రీధర్ బాబు దీనిపై ఆలోచన చేయాలి.. ఇలాంటి వాటిని అరికట్టాలని కోరారు. అమ్మాయి.. అబ్బాయి ఒకే రూమ్ లో ఉండే విధానం బాగాలేదు. ప్రభుత్వం ఆలోచన చేయాలి.. లేదంటే ఇలాంటి హత్యలు జరుగుతూనే ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సీఎం రేవంత్.. షీ టీం తో చర్చలు జరపాలని కోరారు. సమాజంలో ఉన్న విద్యావేత్తలు.. డాక్టర్ లు.. ఆలోచన చేసి దారుణాలను అరికట్టడానికి తమవంతు కృాఎషి చేయాలని కోరారు. కాగా..గద్వాలలో ఐశ్వర్య అనే యువతి తేజేశ్వర్ ను పెళ్లి చేసుకుని ప్రియుడి సాయంతో భర్తను కాటికి పంపిన విషయం తెలిసిందే. పెళ్లైన నెల రోజులకే దారుణానికి ఒడికట్టింది. అంతకు ముందు ఇండోర్ కు చెందిన రాజా రఘువంశీని ఇష్టం లేని పెళ్లి చేసుకున్న సోనమ్ హనీమూన్ కోసమని మేఘాలయకు తీసుకెళ్లి ప్రియుడితో కలిసి కిరాయి హంతకులతో చంపేసింది. ఇక నిన్న జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో పదో తరగతి బాలిక తన ప్రియుడితో ప్రేమ పెళ్లికి ఒప్పుకోవడం లేదని తల్లిపై కక్షగట్టి ప్రియుడి సాయంతో దారుణంగా హతమార్చింది.




visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.



సంపుటి 18 | సంచిక 245

గురువారం | 26 జూన్ 2025 | విజయవాడ | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, అషాఢ శుద్ధ పాడ్యమి మ. 2.47 వరకు, ఆరుద్ర ఉ.10.27 వరకు వర్జ్యం రా.10.06 నుంచి 11.39 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.47 నుంచి 10.59 వరకు తిరిగి మ. 2.59 నుంచి 3.51 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- 700 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 200 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- డాలరుతో రూపాయి మారకం విలువ రూ. 86.07

## ప్రజాస్వామ్యానికి చీకటియుగం 'ఎమర్జెన్సీ'



6లో


- కొత్త తరానికి ఎమర్జెన్సీ గురించి తెలియాలి
- ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు పూర్తి
- ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన బాధితులకు సంఘీభావం
- పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం

## అంతరిక్షంలోకి దూసుకెళ్లిన

# శుభాంశు శుక్లా

### అభినందించిన ప్రధాని మోడీ

- అంతరిక్షంలోకి దూసుకెళ్లిన రెండో భారతీయుడిగా చరిత్ర సృష్టి
- రోదసీలో త్రివర్ణ పతాకం రెపరెప
- శుభాంశు శుక్లా మరో ముగ్గురు వ్యోమగాములతో నింగిలోకి దూసుకెళ్లిన యాక్సియం-4



6లో

## జనవరి 2026 నాటికీ

# క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ఆరంభం




2లో

అమరావతి క్వాంటమ్ వ్యాలి పై జూన్ 30 న నిర్వహించేబోయే జాతీయస్థాయి వర్క్ షాప్ యొక్క పరిచయ కార్యక్రమాన్ని బుధవారం విజయ వాడలోని ఒక ప్రముఖ హోటల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి కార్యదర్శి పి.యస్.ప్రద్యుమ్న, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, నేషనల్ క్వాంటం మిషన్ సభ్యులు ప్రొఫెసర్ అనిల్ ప్రభాకర్, ఐబీఎం సంస్థ డైరెక్టర్ డాక్టర్ అమిత్ సింఘే, ఎల్టీఐ మైండ్ ట్రీ లీడ్ విజయరావు వంటి ప్రముఖులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి కార్యదర్శి పి.యస్.ప్రద్యుమ్న మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను చేసినప్పుడు, దీని వలన రాష్ట్ర ప్రజలకు ఎలాంటి లాభాలు చేకురుతాయి,

## పీ4లో మార్గదర్శుల సంఖ్య పెంచాలి



2లో

- పీ4పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఎన్ఆర్ఐల భాగస్వామ్యం పెంచేందుకు విదేశాల్లో పీ4 సలహాదారుల నియామకం
- ఎంపికైన బంగారు కుటుంబాల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సర్వే
- మంచి ఫలితాలు చూపిన మార్గదర్శులకు గుర్తింపు, గౌరవం

## విద్యా వ్యవస్థను

# పటిష్టం చేయాలి

- జిల్లాల్లోని ఐఏఎస్ అధికారులు వారానికి రెండు పాఠశాలలను సందర్శించాలి
- పాఠశాలల్లో అవసరమైన మేర నూతన గదులు నిర్మించాలి
- పాఠశాలల్లో సోలార్ కిచెన్లు ఏర్పాటు చేయాలి
- పదో తరగతి ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరూ ఇంటర్‌మీడియట్‌లో చేరేలా చూడాలి
- విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. విద్యా శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 48 వేల మంది చేరారని అధికారులు సీఎంకు వివరించారు.



3లో

## తెలుగు రాష్ట్రాల్లో నాలుగురోజుల పాటు వర్షాలు

ఐఎండి సూచనల ప్రకారం వాయువ్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరాల మీదగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని ఆదే ప్రాంతంలో రానున్న 24 గంటల్లో అల్పపీడనం ఏర్పడేందుకు అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు.



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## వెనుకబడిన ప్రాంతాల్లో

# పెట్టుబడులకు ప్రొత్సాహం

- రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కండి...మీరూ అభివృద్ధి చెందండి
- ధనికులు-పేదల మధ్య అసమానతలు తొలగించడమే లక్ష్యం
- ఫిక్కి జాతీయ కార్యవర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు



2లో

రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లో పెట్టుబడులు పెడితే ఎక్కువ ప్రోత్సాహకాలిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పారిశ్రామిక వేత్తలకు వివరించారు. ఫిక్కి జాతీయ కార్యవర్గ సమావేశంలో చంద్రబాబు కీలకోపన్యాసం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులకున్న అవకాశాలను ఫిక్కి ప్రతినిధులకు.. సమావేశానికి హాజరైన వివిధ కంపెనీలకు చెందిన యాజమాన్యాలకు సీఎం వివరించారు. అలాగే ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏయే రంగాలపై ఉన్నాయనే విషయాన్ని కూడా పెట్టుబడిదారుల దృష్టికి తీసుకెళ్లారు. పాలసీ మేకర్‌గా పేదరికం లేని సమాజాన్ని భావితరాలకు అందివ్వడమే తన బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పేదలకు-ధనవంతులకు మధ్య అంతరాలను తగ్గించాలంటూ చంద్రబాబు భావోద్వేగంగా ప్రసంగించారు.

## కుటీర పరిశ్రమలను

# ప్రోత్సహిస్తాం



3లో

- ఆరోగ్య తెలంగాణను నిర్మిస్తాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


పెద్ద ఎత్తున ఉపాధి, ఆదాయాన్ని సృష్టించే కుటీర పరిశ్రమలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం ట్యాంక్ బండ్ పై బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిసి చేతి వృత్తి కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకానికి సంబంధించిన స్టాల్స్ ను ప్రారంభించిన అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు.

## విద్యా ప్రోత్సాహకం


# తల్లికి వందనం

- పిల్లలను చదివించేందుకు ఏ తల్లీ ఇబ్బంది పడకూడదు
- మా అమ్మ త్యాగం వల్లే నాన్న చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారు
- మచిలీపట్నంలో మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం పలికిన తల్లికి వందనం లబ్ధిదారులు
- తల్లికి వందనం పథకం అమలుచేసినందుకు ధన్యవాదాలు తెలిపిన మహిళలు

వివరాలు-2లో



## అంతా ఇంతే!





అందుకేనేమో కూల్చివేతల పాలకులను ప్రజలు కూల్చినట్టున్నారు సార్

## స్థానిక ఎన్నికలకు

# లైన్ క్లియర్

- మూడు నెలల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించండి
- రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించిన తెలంగాణ హైకోర్టు
- ఎన్నికల సంఘానికి అన్ని రకాల సహకారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచన



3లో

రాష్ట్రంలో మూడు నెలల్లోగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అదేవిధంగా ఎన్నికల సంఘానికి ఎన్నికల నిర్వహణకు కావాల్సిన అన్ని రకాల సహకారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ మేరకు జస్టిస్ టీ మాధవీ దేవి తీర్పును వెలువరించారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు

# నగదు రహిత చికిత్స

- ఈ పథకాన్ని తీసుకొచ్చిన కేంద్ర మంత్రికి ధన్యవాదాలు
- ప్రమాద సమాచారంపై పోలీసులు వెంటనే స్పందించాలి
- నగదు రహిత చికిత్స పథకం అమలుపై సన్నాహక సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



3లో

## పాస్‌పోర్ట్ ధృవీకరణలో ఉత్తమ పోలీస్‌గా అవార్డు



7లో

### తెలంగాణ పోలీసులకు 'సర్టిఫికేట్ ఆఫ్ రికగ్నిషన్' ప్రదానం

2024-25 ఆర్థిక సంవత్సరానికి పాస్‌పోర్ట్ దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించినందుకు గుర్తింపుగా, విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలంగాణ పోలీసులకు "సర్టిఫికేట్ ఆఫ్ రికగ్నిషన్"ను ప్రదానం చేసింది. ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ బి. శివధర్ రెడ్డి ఐపిఎస్ స్వీకరించారు.

## డ్రగ్స్‌ను వ్యతిరేకిద్దాం

- మాదక ద్రవ్యాలపై కఠినంగా వ్యవహరిస్తాం
- ఎవరు తీసుకున్నా..చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
- మొదటి థ్రిల్‌గా అనిపిస్తుంది
- కాని అలవాటుగా మారితే జీవితాలు చెడిపోతాయి
- జలవిహార్‌లో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోస్టర్‌లను ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొన్నం, అడ్లూరి,



వివరాలు-3లో